Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 136 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 25-05-2025 పేజీలు :12 వెల :2/-

## మయన్మార్‌లో ఓడలు మునిగి 427 మంది రోహింగ్యాలు మృతి



**మయన్మార్ :** మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్టు ఐక్యరాజ్యసమితి శుక్రవారం వెల్లడించింది. మే9,10 తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్టు అంచనా వేసింది. ఈ విషయం నిర్ధారణ అయితే సముద్రంలో చోటు చేసుకున్న అత్యంత విషాదకర సంఘటనగా ఇది మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఓడల ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నట్టు ఐరాస అనుబంధ శరణార్థి విభాగం అంచనా వేస్తోంది. తొలిప్రమాదం మే 9న చోటు చేసుకోగా, 267 మందిలో 66 మంది బతికి బయటపడినట్టు ప్రాథమికంగా వెల్లడించింది. మే 10 న రెండో నౌక ప్రమాదానికి గురికాగా, 21 మంది బతికి బయటపడినట్టు సమాచారం. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌లో నివసిస్తుంటారు. కానీ సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు గాను లక్షలాది

మిగితా 2లో

## సిస్టర్ స్ట్రోక్‌తో కెటీఆర్ చిన్న మెదడు చితికింది:మంత్రి సీతక్క



**హైదరాబాద్:** సిస్టర్ స్ట్రోక్‌తో కేటీఆర్ చిన్న మెదడు చితికి, అందుకే ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమీషన్లు తీసుకున్నప్పుడు లేని భయం, కమీషన్ ముందుకు రావడానికి మాత్రం ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టులో బాంబులు పెట్టిందని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, దాన్ని కపిపుచ్చుకోవడానికి పిచ్చిపిచ్చిగా కెటిఆర్ మాట్లాడుతున్నారని అన్నారు. మరి అధికారంలో ఉన్నప్పుడు ఈ విషయాన్ని ఎందుకు నిరూపించాలేదో కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. సచివాలయంలో శనివారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ అబద్ధాల పునాదుల మీద వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోబెల్స్‌ను మించిన గ్లోబల్ ప్రచారానికి కేటీఆర్ అంబాసిడర్

మిగతా 2లో

# ప్రధాని మోదీని కలిసిన సీఎం రేవంత్ !

- కీలక అంశాలపై చర్చ
- హైదరాబాద్ మెట్రో ఫేజ్- ఆమోదానికి విజ్ఞప్తి
- ఆర్ఆర్ఆర్ సమగ్ర అభివృద్ధికి సీఎం విన్నపం
- రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ ప్రతిపాదనలు
- సెమీకండక్టర్ పరిశ్రమలో తెలంగాణ ప్రతిష్ఠాత్మక అవకాశాలు
- రక్షణ రంగంలో తెలంగాణకు సమాన మద్దతు కోరిన ముఖ్యమంత్రి



రూ. 24,269 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ జాయింట్ వెంచర్ ప్రాజెక్టులో కేంద్ర వాటా 18 శాతం కాగా, రాష్ట్ర వాటా 30 శాతం. ఇటీవలి కాలంలో చెన్నై, బెంగళూరుకు ఆమోదించిన మెట్రో ప్రాజెక్టుల ఆధారంగా హైదరాబాద్ ప్రాజెక్టుకు కూడా అనుమతి ఇవ్వాలన్నారు.

**రీజినల్ రింగ్ రోడ్ అభివృద్ధిపై ప్రధానమంత్రిని కోరిన సీఎం**

హైదరాబాద్ మహానగరం చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా ఒకేసారి ప్రారంభించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఇప్పటికే భూ సేకరణలో పురోగతి ఉన్న ఉత్తర భాగం పూర్తయ్యేలోపు దక్షిణ భాగాన్ని చేపట్టకపోతే వ్యయం పెరిగే ప్రమాదం ఉందని వివరించారు. భూసేకరణ వ్యయంలో 50 శాతం భారాన్ని భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదన.. రీజినల్ రింగ్ రోడ్డు (RRR) కు సమాంతరంగా 370 కి.మీ పరిధిలో రీజినల్ రింగ్ రైల్వే (Regional Ring Railway) లైన్ నిర్మించాల్సిన అవసరం ఉందని, దీనికి కూడా కేంద్రం సహకరించాలని

మిగతా 2లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ప్రధాన అంశాలను చర్చించారు. పలు ప్రాజెక్టులను ప్రస్తావించిన సీఎం రేవంత్.. వాటి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ప్రధాన మంత్రిని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-II విస్తరణ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నవించారు. గతంలో నిర్మించిన 69 కి.మీ ఫేజ్-I తరువాత నగర విస్తరణకు అనుగుణంగా 76 కి.మీ పొడవుతో ఐదు కారిడార్ల ఫేజ్-II ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రానికి పంపామని గుర్తుచేశారు.




## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాలా కలిసి పనిచేయాలి

- నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపు

నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశంలో దేశ అభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టి సారించారు. అన్ని రాష్ట్రాలు కలిసి పనిచేసి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఒక రాష్ట్రం, ఒక ప్రపంచ పర్యాటక గమ్యస్థానం అభివృద్ధి గురించి కూడా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నమూనాను ప్రశంసిస్తూ, ఇతర రాష్ట్రాలు కూడా దీనిని అనుసరించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడి కల అని అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 140 కోట్ల మంది దేశప్రజల ఆకాంక్ష. మనం అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదన్నారు ప్రధాని

మిగతా 2లో



## వేశ్యలుగా చూస్తున్నారు.. మిస్ వరల్డ్ పోటీ నుంచి తప్పుకున్న మిస్ ఇంగ్లండ్

**హైదరాబాద్ :** మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా కంటెస్టెంట్లకు అనేక పోటీలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఓ షాకింగ్ సంఘటన చోటు చేసుకుంది. మిస్ వరల్డ్ పోటీల నుంచి ఓ అభ్యర్థి వైదొలగింది. 74 ఏళ్ల మిస్ వరల్డ్ పోటీల చరిత్రలో కంటెస్టెంట్ ఇలా మధ్యలో వైదొలగడం ఇదే ప్రథమం. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న మిస్ వరల్డ్ అంతర్జాతీయ పోటీల నుంచి ఒక కంటెస్టెంట్ హఠాత్తుగా తప్పుకుంది. బ్రిటన్‌కు చెందిన


మిగితా 2లో

## మంత్రి ఉత్తమ్‌కు మతి భ్రమించినట్లుంది

- హరీష్ రావు



2



2లో

## రళకు తొలకరి పలకరింత... ముందుగా వచ్చేసిన నైరుతి

- 16 ఏళ్ల తర్వాత తొలిసారి ముందస్తురాక
- రాబోయే అయిదు రోజుల్లో ఏపీ, తెలంగాణలో వర్షాలు
- అప్పుడే రెండు రాష్ట్రాల్లో చల్లబడుతున్న వాతావరణం
- తమ అంచనాలు తప్పాయంటున్న నిపుణులు

## గాయపడ్డ పూంచ్‌కు న్యాయం కావాలి

- రాహుల్ గాంధీ



జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు ,ఎంపి రాహుల్ గాంధీ శనివారం పర్యటించారు. ఈ ప్రాంతంపై పాకిస్థాన్ బలగాలు కొద్ది రోజుల క్రితం బాంబు దాడులకు దిగాయి. దాడుల బాధిత కుటుంబాలను రాహుల్ పరామర్శించారు. ఈ ప్రాంతం వారికి కనివిని ఎరుగని రీతిలో నష్టం వాటిల్లింది. ఇది పెను విషాదం నింపిందని స్పందించారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ

మిగితా 2లో

సత్యమేవ జయతే



# రళికు తొలకరి పలకరింత... ముందుగా వచ్చేసిన నైరుతి

కొద్ది రోజులుగా ఉగ్ర భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న దేశ ప్రజలకు చల్లని కబురు అందింది.. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలో ప్రవేశించాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. దీంతో 2009 తర్వాత దేశంలోకి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అంటే 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతు పవనాలు తమ అంచనాల కంటే ముందుగా వచ్చేశాయని నిపుణులు తెలిపారు.చివరిసారిగా 2001, 2009లో రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. ఆ రెండేళ్లలో మే 23వ తేదీన కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. అయితే.. 1918లో అత్యంత వేగంగా మే 11వ తేదీన కేరళను తాకి రికార్డు సృష్టించాయి. ఆలస్యంగా ప్రారంభమైన రికార్డు 1972లో నమోదైంది. ఆ ఏడాది రుతుపవనాలు జూన్ 18వ తేదీ నాటికి కానీ ప్రారంభం కాలేదు. గత 25ఏళ్లలో 2016లో ఆలస్యంగా రుతుపవనాలు జూన్ 9వ తేదీన కేరళలోకి ప్రవేశించాయి. ఇక.. గతేడాది మే 30వ తేదీన, 2023లో జూన్ 8వ తేదీన, 2022లో మే 29, 2021లో జూన్ 3, 2020లో జూన్ 1, 2019లో జూన్ 8, 2018లో మే 29న నైరుతి రుతుపవనాలు దేశంలో ప్రవేశించాయి. ఈ సారి అన్నింటికంటే వేగంగా కేరళను తాకి 16 ఏళ్ల తర్వాత రికార్డు సృష్టించాయి.

**దక్షిణాది రాష్ట్రాల్లో మారిన వాతావరణం...**

దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, దక్షిణ కర్నాటక, కొంకణ్, గోవాలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. మే 29వ తేదీ వరకు కేరళ, తీరప్రాంత కర్నాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు గంటకు 40-50 కి.మీ వేగంతో వీస్తాయని పేర్కొంది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

**పశ్చిమ రాష్ట్రాల అంచనా..**

దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో తూర్పు-మధ్య అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడి మే 24 ప్రారంభంలో రత్నగిరికి వాయువ్యంగా 40 కి.మీ దూరంలో కేంద్రీకృతమవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది తూర్పు వైపునకు కదిలి శనివారం రత్నగిరి, దపోలి మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. మహారాష్ట్ర తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం మధ్యాహ్నం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముంబయిలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఆ సమయంలో గంటకు 40- 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. భారత వాతావరణ శాఖ గోవాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఆదివారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముందు జాగ్రత్త చర్యగా నదులు, జలపాతాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొంది. గత 24 గంటల్లో గోవా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

**ఉత్తరాది రాష్ట్రాల అంచనా..**

మే 24న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, యూపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులుతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జమ్ముకశ్మీర్, లద్ధాఖ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే కొన్ని రోజుల్లో ఝార[illegible]ండ్ అంతటా ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని తెలిపింది. మే 24-26 మధ్య బంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్, ఒడిశా, బిహార్ లో ఉరుములు, ఈదురుగాలులుతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం, ఆదివారం మధ్యప్రదేశ్, బిహార్ లో గంటకు 50-70 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. అండమాన్ నికోబార్ (మే 24-26), విదర్భ, ఛత్తీస్ గఢ్ (మే 24), బిహార్ (మే 25), ఒడిశా (మే 24, మే 27-29), బంగాల్, సిక్కిం (మే 28-29) లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాలా కలిసి పనిచేయాలి

మోదీ.%ఢిల్లీలో నీతి ఆయోగ్ ముఖ్యమైన సమావేశం జరిగింది. దేశంలోని చాలా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇందులో పాల్గొన్నారు. దేశ అభివృద్ధి వేగాన్ని మనం పెంచాలని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి కట్టుగా పనిచేసి, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఒక రాష్ట్రం: ఒక ప్రపంచ గమ్యస్థానం విధానం పర్యాటకాన్ని పెంచడమే కాకుండా సమీప నగరాల అభివృద్ధికి కూడా దారితీస్తుం దన్నారు. భారతదేశం పట్టణీకరణ వైపు వేగంగా కదులుతోంది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల కోసం మనం కృషి చేయాలి. వృద్ధి, ఆవిష్కరణ, స్థిరత్వం మన నగరాల చోదక శక్తిగా మారాలని ప్రధాని మోదీ అన్నారు. అందరి కళ్ళు నీతి ఆయోగ్ సమావేశంపైనే ఉన్నాయి. ప్రధాని మోదీ అధ్యక్షత వహిం చిన ఈ సమావేశంలో బీహార్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. సాయంత్రం 5 గంటలకు ప్రధాని మోదీ సమావేశం ముగింపు ప్రసంగం చేస్తారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధానమంత్రి నిర్వహిస్తున్న మొదటి ప్రధాన సమావేశం ఇది. సాధారణంగా, పూర్తి కౌన్సిల్ సమావేశం ప్రతి సంవత్సరం జరుగుతుంది. గత సంవత్సరం ఇది జూలై 27న జరిగింది.దనీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో స్వర్ణాంధ్రపై ప్రజెంటేషన్ ఇచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. ఏపీ ప్రతిపాదనలను ఇతర రాష్ట్రాలు పరిశీలించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ సూచించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని.. గూగుల్, టెక్నాలజీని వాడుతున్నామని తెలిపారు. 2029 నాటికి పేదరిక నిర్మూలనే తమ లక్ష్యమన్నారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌పై పలువురు ప్రశంసలు కురిపించారు.

# సిస్టర్ స్ట్రోక్‌తో కెటిఆర్ చిన్న మెదడు చితికింది : మంత్రి సీతక్క

గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఌప్రతిపక్ష హోదాకు కేటీఆర్ పనికిరారన్న మంత్రి సీతక్క ప్రజల కోసం ఆయన ఎప్పుడూ పని చేయరని, కానీ అబద్దాలను ప్రచారం చేయటంలో మాత్రం ముందుంటారని ఆరోపించారు. కెసిఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని కవిత చెప్పిందని, కవిత చెప్పిన దెయ్యం నువ్వేనా కేటీఆర్ అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని అన్నారు. త్యాగాల మీద రాజభోగాలనుభవించిన చరిత్ర కెసిఆర్ కుటుంబానిదని విమర్శించారు. కెసిఆర్ కుటుంబానికి దోచుకునీ, దాచుకునే చరిత్ర ఉందని విమర్శించారు. భారతదేశ ఔన్నత్యం కోసం భారతదేశ ప్రజల కోసం మాట్లాడుతున్న రాహుల్ గాంధీ మీద కక్షకట్టి ఈడిని ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న మోదీ ప్రశంసల కోసం కేటీఆర్ పాకులాడుతున్నారని తెలిపారు. సిస్టర్ స్ట్రోక్ తో బాధపడుతున్న కేటీఆర్ గాంధీ కుటుంబాన్ని, రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ ఏదో మాట్లాడుతూ శునకానందం పొందుతున్నాడని ఎద్దేవా చేశారు.

# వేశ్యలుగా చూస్తున్నారు.. మిస్ వరల్డ్ పోటీ నుంచి తప్పుకున్న మిస్ ఇంగ్లండ్

**హైదరాబాద్ :** మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా కంటెస్టెంట్లకు అనేక పోటీలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఓ షాకింగ్ సంఘటన చోటు చేసుకుంది. మిస్ వరల్డ్ పోటీల నుంచి ఓ అభ్యర్థి వైదొలగింది. 74 ఏళ్ల మిస్ వరల్డ్ పోటీల చరిత్రలో కంటెస్టెంట్ ఇలా మధ్యలో వైదొలగడం ఇదే ప్రథమం.హైదరాబాద్ వేదికగా జరుగుతున్న మిస్ వరల్డ్ అంతర్జాతీయ పోటీల నుంచి ఒక కంటెస్టెంట్ హఠాత్తుగా తప్పుకుంది. బ్రిటన్‌కు చెందిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ అనూహ్యంగా ఈ పోటీల నుంచి వైదొలగింది. ముందు ఆమె వ్యక్తిగత కారణాల వల్ల పోటీల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించినప్పటికీ.. ఆ తర్వాత ఆమె సంచలన ఆరోపణలు చేసింది. ఆమె చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు నెట్టింట వాడీవేడి చర్చ నడుస్తోంది. ఆమె స్వేదేశం వెళ్లిన తర్వాత పోటీల నిర్వహణ పైన అక్కడి పత్రిక ది సన్ కు ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలు చేసింది. 24 ఏళ్ల మిల్లా మాగీ, గత ఏడాది మిస్ ఇంగ్లాండ్ టైటిల్ గెలిచింది. దీంతో ఆమె ప్రస్తుతం భారతదేశం, హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనడానికి వచ్చింది. మరో వారం రోజుల్లో ఫైనల్ పోటీలు నిర్వహించనుండగా.. ఇప్పుడు ఆమె హఠాత్తుగా వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాను పోటీల నుంచి తప్పుకోవడానికి గల కారణాలు వివరించింది మాగీ. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా పోటీదారులను ఉదయం నుంచి రాత్రి వరకు మేకప్‌తోనే ఉండేలా చేస్తున్నారని.. ఆఖరికి ఉదయం టిఫిన్ చేసే



సమయంలో కూడా మేకప్ తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. అంతేకాక కొన్నిసందర్భాల్లో నైట్ డ్రెస్సులతో ఉండాల్సి వస్తుందని సాయంత్రం నిర్వహించే కొన్ని కార్యక్రమాల్లో భాగంగా మేల్ స్పాన్సర్లతో కూర్చోవాల్సి వస్తుందని తెలిపింది. ధనవంతులైన స్పాన్సర్లను అలరించాలంటూ తమ మీద ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించింది. తనని వేశ్యలుగా చూస్తున్నారంటూ మాగీ సంచలన ఆరోపణలు చేసింది. ఈ పోటీ ఉద్దేశం మంచిదే అయినా.. నిర్వహణ పద్ధతులు మాత్రం సరిగా లేవని ఆమె చెప్పుకొచ్చింది. తనలో మార్పు కోసం ఈ పోటీలకు వచ్చానని కానీ ఇక్కడి పరిస్థితులు చూసి తాను షాక్ అయ్యానని చెప్పుకొచ్చింది. ఈ విధానం పూర్తిగా తప్పు. మేం ఇలా చేయడానికి రాలేదు. ప్రజలను అలరించడానికి మేం అక్కడ కూర్చునే కోతులం కాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మరీ ముఖ్యంగా మహిళలకు తగిన గౌరవం లేకపోవడం తనను బాగా కలచివేసిందని.. అందుకే తాను పోటీల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మాగీ వ్యాఖ్యలు ప్రపంచ ఫ్యాషన్ వీధుల్లో సంచలనంగా మారాయి. ఇది ఇలా ఉంటే ఆమె ఆరోపణలను పోటీ నిర్వాహకులు తొసిపుచ్చారు%ొ% తమపై దుష్ప్రచారం చేసేందుకు కుట్ర పూరితంగా నిందలు వేస్తున్నారంటూ ఆమె వ్యాఖ్యాలను ఖండించారు. ఇక మిల్లా మాగీ ఈ పోటీ నుంచి వైదొలగడంతో ప్రస్తుతం ఆమె స్థానంలో మిస్ లివర్‌పూల్ అయిన 25 ఏళ్ల షార్లెట్ గ్రాంట్ మిస్ వరల్డ్ ఫైనల్‌లో పాల్గొంటున్నారు. ఈ ఫైనల్ ఈ వారం ప్రపంచవ్యాప్తంగా 180 దేశాల్లో ప్రసారం కానుంది. మే 31న హైటెక్స్ వేదికగా మిస్ వరల్డ్ 2024 ఫైనల్ పోటీ అంగరంగ వైభవంగా జరగనుంది.

# మళ్లీ కొవిడ్ టెస్టులు!

**బన్సీలాల్‌పేట:** కరోనా కేసులు మరోసారి నమోదవుతుండడంతో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ప్రస్తుతం వెలుగుచూస్తున్న కరోనా వేరియంట్ పెద్ద ప్రమాదకారి కాకపోయినప్పటికీ ముందు జాగ్రత చర్యగా అనుమానిత లక్షణాలుంటే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పటికే నగరంలో ఓ పాజిటివ్ కేసు నమోదవడంతో అనుమానితులకు పరీక్షలు జరిపేందుకు వైద్యాధికారులు చర్యలు చేపట్టారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నమోదైన కరోనా కేసును దృష్టిలో పెట్టుకుని జిల్లా పరిధిలో మల్కాజిగిరి ఏరియా హాస్పిటల్, జనరల్ హాస్పిటల్‌లో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో ఇప్పటికే గాంధీ దవాఖానలో కరోనా పరీక్షలు జరుపుతుండగా, మరో 5 కొవిడ్ టెస్ట్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు జిల్లా, వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ప్రస్తుతం జిల్లా పరిధిలో ఎలాంటి కరోనా కేసులు నమోదు కాలేదని, పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికపప్పుడు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో కొండాపూర్ జిల్లా హాస్పిటల్‌తో పాటు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో కరోనా పరీక్షలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లా పరిధిలో ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదని, కేసుల ఆధారంగా కొవిడ్ టెస్ట్ కేంద్రాలను పెంచుతామన్నారు.

**అనుమానాస్పద లక్షణాలుంటే..**

అక్కడక్కడ నమోదవుతున్న కరోనా కేసులతో భయపడాల్సిన పనిలేదంటున్నారు వైద్యనిపుణులు. అయితే వైరస్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులపై కొంత ప్రభావం చూపే అవకాశమున్నందున ఆ రోగులు జాగ్రతలు పాటించాల్సిన అవసరం ఉందని




సూచిస్తున్నారు. అంతేకాకుండా కొవిడ్ అనుమానిత లక్షణాలున్నవారు ముందు జాగ్రత్త చర్యగా కరోనా పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎవరికైనా పాజిటివ్ అని నిర్ధారణ జరిగితే వెంటనే వారు స్వీయ ఐసొలేషన్ పాటిస్తూ వైద్యులు సూచించిన మందులు వాడాలని చెబుతున్నారు.

**కొవిడ్ కమిటీ ఏర్పాటు...**కొవిడ్ కేసుల వ్యాప్తి నేపథ్యంలో గాంధీ దవాఖాన పాలన యంత్రాంగం అప్రమతంగా ఉన్నదని సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో కొవిడ్ కేసులను ఎదుర్కోవడానికి 10 మంది వైద్య నిపుణులతో ప్రత్యేక కొవిడ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు.అలాగే 60 బెడ్లతో కూడిన 3 కరోనా వార్డులను సిద్ధం చేశామని చెప్పారు. ఇందులో అత్యవసర రోగుల కోసం 15 బెడ్లతో స్పెషల్ వార్డును ఎమర్జెన్సీ విభాగం వెనక ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కొవిడ్ నిబంధనలు పాటించాలని.. ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలన్నారు.

**కొవిడ్ కమిటీ ఇదే...**

కొవిడ్ కమిటీ చైర్మన్ గా సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, నోడల్ ఆఫీసర్‌గా జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ ఎల్ సునీల్ కుమార్ వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కే సునీల్ కుమార్, ఆర్‌ఎంవో -1 డాక్టర్ శేషాద్రి, పల్మనాలజీ హెచ్‌వోడీ డాక్టర్ కృష్ణమూర్తి, అనిస్థీషియా హెచ్‌వోడీ ఆవుల మురళీధర్, పీడియాట్రిక్ హెచ్‌వోడీ డాక్టర్ వాసుదేవ్, గైనకాలజీ హెచ్‌వోడీ డాక్టర్ రాధా, మైక్రో బయాలజీ హెచ్‌వోడీ డాక్టర్ పూజ, డ్యూటీ ఆర్‌ఎంవో, పీజీ వైద్యులు ఉన్నారు. కొవిడ్ పాజిటివ్ బాధితులు గాంధీలో అడ్మిట్ అయిన పరిస్థితుల్లో వారికి అందించే అత్యవసర వైద్యం, తదితర వసతులపై ఈ కమిటీ ఎప్పటికప్పుడు సమావేశమై నిర్ణయాలు తీసుకుంటుందని డిప్యూటీ డాక్టర్ కే సునీల్ కుమార్ తెలిపారు.

# మయన్మార్‌లో ఓడలు మునిగి 427 మంది రోహింగ్యాలు మృతి

రోహింగ్యాలు 2017లో బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. మయన్మార్‌లో గత ఏడాది సైనిక తిరుగుబాటు అనంతరం , వారి వలసలు మరింత పెరిగాయి. దీంతో దక్షిణ బంగ్లాదేశ్ లోని శరణార్థ శిబిరాలు కిక్కిరిసి పోయాయి. అక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వారంతా ఇతర ప్రాంతాలకు వెళ్లి పోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ సందర్భంగా ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. 2024లో సముద్రం లోనే ప్రమాదం జరిగి 657 మంది రోహింగ్యాలు మృతి చెందారు.

# వేశ్యలుగా చూస్తున్నారు.. మిస్ వరల్డ్ పోటీ నుంచి తప్పుకున్న మిస్ ఇంగ్లండ్

మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ అనూహ్యంగా ఈ పోటీల నుంచి వైదొలగింది. ముందు ఆమె వ్యక్తిగత కారణాల వల్ల పోటీల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించినప్పటికీ.. ఆ తర్వాత ఆమె సంచలన ఆరోపణలు చేసింది. ఆమె చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు నెట్టింట వాడీవేడి చర్చ నడుస్తోంది. ఆమె స్వేదేశం వెళ్లిన తర్వాత పోటీల నిర్వహణ పైన అక్కడి పత్రిక ది సన్ కు ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలు చేసింది.24 ఏళ్ల మిల్లా మాగీ, గత ఏడాది మిస్ ఇంగ్లాండ్ టైటిల్ గెలిచింది. దీంతో ఆమె ప్రస్తుతం భారతదేశం, హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనడానికి వచ్చింది. మరో వారం రోజుల్లో ఫైనల్ పోటీలు నిర్వహించనుండగా.. ఇప్పుడు ఆమె హఠాత్తుగా వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాను పోటీల నుంచి తప్పుకోవడానికి గల కారణాలు వివరించింది మాగీ. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా పోటీదారులను ఉదయం నుంచి రాత్రి వరకు మేకప్‌తోనే ఉండేలా చేస్తున్నారని.. ఆఖరికి ఉదయం టిఫిన్ చేసే సమయంలో కూడా మేకప్ తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది.

అంతేకాక కొన్నిసందర్భాల్లో నైట్ డ్రెస్సులతో ఉండాల్సి వస్తుందని సాయంత్రం నిర్వహించే కొన్ని కార్యక్రమాల్లో భాగంగా మేల్ స్పాన్సర్లతో కూర్చోవాల్సి వస్తుందని తెలిపింది. ధనవంతులైన స్పాన్సర్లను అలరించాలంటూ తమ మీద ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించింది. తనని వేశ్యలుగా చూస్తున్నారంటూ మాగీ సంచలన ఆరోపణలు చేసింది.ఈ పోటీ ఉద్దేశం మంచిదే అయినా.. నిర్వహణ పద్ధతులు మాత్రం సరిగా లేవని ఆమె చెప్పుకొచ్చింది. తనలో మార్పు కోసం ఈ పోటీలకు వచ్చానని కానీ ఇక్కడి పరిస్థితులు చూసి తాను షాక్ అయ్యానని చెప్పుకొచ్చింది. ఈ విధానం పూర్తిగా తప్పు. మేం ఇలా చేయడానికి రాలేదు. ప్రజలను అలరించడానికి మేం అక్కడ కూర్చునే కోతులం కాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మరీ ముఖ్యంగా మహిళలకు తగిన గౌరవం లేకపోవడం తనను బాగా కలచివేసిందని.. అందుకే తాను పోటీల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మాగీ వ్యాఖ్యలు ప్రపంచ ఫ్యాషన్ వీధుల్లో సంచలనంగా మారాయి.ఇది ఇలా ఉంటే ఆమె ఆరోపణలను పోటీ నిర్వాహకులు తొసిపుచ్చారు%ొ% తమపై దుష్ప్రచారం చేసేందుకు కుట్ర పూరితంగా నిందలు వేస్తున్నారంటూ ఆమె వ్యాఖ్యాలను ఖండించారు.ఇక మిల్లా మాగీ ఈ పోటీ నుంచి వైదొలగడంతో ప్రస్తుతం ఆమె స్థానంలో మిస్ లివర్‌పూల్ అయిన 25 ఏళ్ల షార్లెట్ గ్రాంట్ మిస్ వరల్డ్ ఫైనల్‌లో పాల్గొంటున్నారు. ఈ ఫైనల్ ఈ వారం ప్రపంచవ్యాప్తంగా 180 దేశాల్లో ప్రసారం కానుంది. మే 31న హైటెక్స్ వేదికగా మిస్ వరల్డ్ 2024 ఫైనల్ పోటీ అంగరంగ వైభవంగా జరగనుంది.

# మంత్రి ఉత్తమ్‌కు మతి భ్రమించినట్లుంది: హరీష్ రావు

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇష్టారీతిగా మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మతి భ్రమించినట్లుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. చెప్పిన అబద్దాన్నే మళ్లీ మళ్లీ చెబితే ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఉత్తమ్ ఉండటం దౌర్భాగ్యం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేయడమే రేవంత్, ఉత్తమ్‌లకు సింగిల్ పాయింట్ ఎజెండాగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్లను, పంప్ హౌజ్‌లను వాడుకుంటూనే మరోవైపు అది వైట్ ఎలిఫెంట్ అనడం ఏంటనీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని నిలదీశారు. రేవంత్, ఉత్తమ్‌లే తెలంగాణ పాలిట వైట్ ఎలిఫెంట్లు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఒకరు రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతున్నారు.. మరొకరు నీటి వాటాకు గండి కొడుతున్నారని ఆరోపించారు. ఏడాదిన్నర నుంచి కాళేశ్వరం మీద కుట్రలు చేయడం తప్ప, ఎక్కడా ఒక ప్రాజెక్టు పూర్తి చేసింది లేదు..ఒక్క ఎకరాకు నీళ్ళు ఇచ్చింది లేదని మండిపడ్డారు.తుమ్మిడిహెట్టి దగ్గర కట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చడం కమిషన్ల కోసమే అని అదే పనిగా కారు కూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎప్పుడు, ఎక్కడ వాస్తవాలు చెప్పడానికైనా తాము సిద్ధం అని స్పష్టం చేశారు. విచారణ తర్వాత చర్యలు తప్పవని మంత్రి ముందే ఎలా ప్రకటిస్తున్నారని, మంత్రి మనసులో ఉన్న కుట్రకు ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలని ప్రశ్నించారు.

# ప్రధాని మోదీని కలిసిన సీఎం రేవంత్ !

ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని డ్రైపోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్ లోని బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కోరారు. ఔషధ ఎగుమతులు, తయారీ రంగ అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

**సెమీకండక్టర్ రంగంలో తెలంగాణకు అవకాశాలు..**

ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ISM)కు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తోందని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ తెలిపారు. సెమీకండక్టర్ పరిశ్రమలో తెలంగాణ కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ప్రముఖ కేంద్రాలు, మౌలిక వసతులు, నైపుణ్యం గల మానవ వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రతిపాదించిన ప్రాజెక్టుకు ఆమోదం తెలిస్తే, పెట్టుబడులు, ఉద్యోగాలు పెరుగుతాయన్నారు.

**రక్షణ రంగంలో తెలంగాణకు మద్దతు కోరిన సీఎం..**

హైదరాబాద్ మొదటి నుంచి రక్షణ రంగంలో కీలకంగా ఉంటోన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ రంగంలో ప్రోత్సాహం అవసరమన్నారు. హైదరాబాద్ - బెంగళూరు డిఫెన్స్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణకు కూడా సమాన మద్దతు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కోరారు.

# గాయపడ్డ పూంచ్‌కు న్యాయం కావాలి:రాహుల్ గాంధీ

మధ్యలో పాకిస్థాన్ బలగాలు ఈ ప్రాంతాన్ని లక్షంగా ఎంచుకుని దాడికి దిగాయి. వైమానిక దాడులు , బాంబు మోతలతో ఈ ప్రాంతం దద్దరిల్లింది, పాక్ సైన్యం పౌర ప్రాంతాల పై నేరుగా దాడులకు దిగింది. ఇక్కడి బాధితులను తాను కలిసినట్లు , బాధితులతో గంటకు పైగా మాట్లాడినట్లు వివరించారు. ఇక్కడి ప్రజలను తాను కలిసినప్పుడు వారి కడగండ్ల గురించి అర్థం అయిందని వివరించారు. ఇక్కడి వారు కోరినట్లు తాను ఈ దాడుల విషయాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు

**నిర్మాణ దశలో రైతుబజార్ రైతులు బురదలో కూర్చొని కూరగాయల అమ్మకాలు వర్షం పడితే ఇబ్బందులు పడుతున్న రైతులు, పట్టించుకోని మార్కెట్ కమిటీ అధికారులు**





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.వికారాబాద్ రైతుబజార్ నిర్మాణ పనులు ఇంకా పూర్తికాలేదు. అయితే, ఇప్పటికీ అదే ప్రాంగణంలో రైతులు తమ కూరగాయలు అమ్ముకోవాల్సి వస్తోంది. నిర్మాణం పూర్తి కాకముందే వాణిజ్యం సాగించడంతో అక్కడ మౌలిక సదుపాయాలు లేవు. ముఖ్యంగా వర్షం పడిన ప్రతిసారీ ప్రదేశం పూర్తిగా బురదమయమవుతోంది.ఈ కారణంగా అమ్మకందారులు మరియు కొనుగోలుదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. రైతులు చెబుతున్న దాని ప్రకారం, “మునుపు రోడ్డుకి ఇరువైపులా కూర్చొని అమ్మేవాళ్లం. అప్పుడు వర్షం వచ్చినా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడు బురదలో కూర్చోవాల్సి వస్తోంది.”కొనుగోలు దారులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. “ఇంతకుముందు సౌకర్యంగా ఉండేది. ఇప్పుడిది అనారోగ్యానికి కూడా కారణమవుతుంది” అని ఒక వినియోగదారు తెలిపారు.రైతులు మరియు స్థానికులు అధికారులను కోరుతూ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి తగిన వసతులు కల్పించాలి” అనే డిమాండ్ చేస్తున్నారు,.

## MPUPS.చిప్పల్ తుర్తి పాఠశాల నుండి జక్కపల్లి మోడల్ స్కూల్ కు11 మంది విద్యార్థులు ఎంపిక.



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్మండలం లోని జక్కపల్లి మోడల్ స్కూల్ కు %వీూఖూ%. చిప్పల్ తుర్తి పాఠశాల నుండి2025-26 విద్యా సంవత్సరానికి గాను 11మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి డి.తారసింగ్మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ . రవికుమార్ గార్లు తెలిపారు.ఎంపికైన 11 మంది విద్యార్థులలో వడ్ల. ప్రణవి అనే విద్యార్థిని రాష్ట్రం లో 19 వ ర్యాంకు జిల్లాలో మొదటి ర్యాంకు సాధించి నందుకు గాను మండల ప్రభుత్వ పాఠశాలల పనితీరు పై %వీజుూ% తారసింగ్ గారు హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన11మంది విద్యార్థులలో 10వ ర్యాంకులోపు ముగ్గురు విద్యార్థులు వడ్ల.ప్రణవి 1ర్యాంకు, పార్వతి. శ్రీనిధి 4వ ర్యాంకు, డప్పు. వర్ధిని 8వ ర్యాంకు సాధించడం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్. రవికుమార్ ఉపాధ్యాయులు . వి.మోహనరావు, యన్.హనుమండ్లు, ఇ.కవిత గార్ల కృషి ఎంతో ఉందని %వీజుూ% తారసింగ్ గారు వారిని ప్రశంశించారు. గత 4,5 సంవత్సరాలనుండి మా గ్రామ పాఠశాల నుండి 10 నుండి 15మంది విద్యార్థులు మోడల్ స్కూల్ జక్కపల్లి కి ఎంపిక కావడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయుల పని తీరుపై సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది.

**రైతు బజార్ కూరగాయ మార్కెట్ యార్డ్ లో పెండింగ్ షెడ్లు వెంటనే నిర్మించాలి. కూరగాయల రైతులకు కనీస వసతులు కల్పించాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్.**





సత్యమేవ జయతే. వికారాబాద్ జిల్లా. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో రైతు బజార్ లో ఉన్న రైతుల కూరగాయల మార్కెట్ యార్డ్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, బృందం నాయకులు సందర్శించి సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ...ఉన్న రేకుల షెడ్లు తొలగించి కొత్తవి నిర్ణయిస్తామని చెప్పి నేటికి 2ఏండ్లు గడుస్తున్న నిర్మాణాలు పూర్తి చెయ్యలేదు. బేసిమీట్ లెవల్ లో దర్శనమిస్తున్నవి, రైతులు వర్షానికి అవస్తులు పడుతున్నారు.ఎండకు ఎండుతున్నారు మార్కెట్ యార్డ్ లో కనీస వసతులు లేవు. మంచినీళ్ళు,కరెంటు, బాత్ రూమ్ లు లేక అనేక అవస్తులు పడుతున్నారు రైతులు అంటే ప్రభుత్వానికి ఇంత కూడా కనికరం లేదా కనీస వసతులు కల్పించరా..రైతులు అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్, జిల్లాలో, రైతుల పట్ల వివక్షలు ఎందుకు అంటున్నారు స్పీకర్ ప్రసాద్ కుమార్ ,జిల్లా కలెక్టర్ వెంటనే వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న రైతుల కూరగాయల మార్కెట్ యార్డ్ సందర్శించాలి.కనీస వసతులు కల్పించాలి. కొత్త యార్డ్ లు నిర్మించే వరకు, ఎండకు, వర్షానికి తాత్కాలిక వసతులు కల్పించాలి లేనిచో మార్కెట్ యార్డ్ లో ఉన్న రైతులతో కలిసి సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ కార్యాలయం,జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నవీన్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యామలయ, నాయకులు యాదయ్య, అనిల్ శ్రీనివాస్ కమల్ రెడ్డి వీరన్న అండాలు యాదమ్మ నర్సింలు రాంచందర్ ప్రతాప్, సతీష్ రెడ్డి,అనిల్ ఎల్లమ్మ గౌస్ పాషా, జంగీర్ తిరుమలయ్య మల్లయ్య సంగయ్య లక్ష్మణ్ నర్సింలు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సహాయం పొందుటకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్ కోర్టును ఆశ్రయించవచ్చు

**నర్సాపూర్ మండల స్థాయి అధికారులు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి మండల స్థాయి తహసిల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్స్, పంచాయతీ సెక్రెటరీ,లతో సమీక్ష సమావేశం నిర్వహించిన న్యాయమూర్తి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, ప్రాముఖ్యతను మండల స్థాయి అధికారులకు తెలియజేసిన న్యాయమూర్తి**

**ఎం.హేమలత.. జూనియర్ సివిల్ జడ్జ్... చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్**









సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి మండలాల తహసిల్దార్, ఎం.పీ.డీ.ఓ.లు, ఎస్సైలు, అగ్రికల్చర్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం.హేమలత, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు మాట్లాడుతూ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి నర్సాపూర్, కౌడిపల్లి, చిలిపిచేడ్, శివంపేట్, మండలాల గ్రామీణ ప్రాంత ప్రజలు పలు రకాల సమస్యలతో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు, తద్వారా లీగల్ సర్వీస్ ద్వారా ఫ్రీ లిటిగేషన్ కేస్ నమోదు చేసుకొని సంబంధిత మండల స్థాయి అధికారులకు కానీ, వ్యక్తులకు కానీ నోటీసులను జారీ చేసి సమస్య పరిష్కారానికి పి.ఎల్.సి. కేసులను కొనసాగిస్తున్నాం, అట్టి నోటీసులకు మండల స్థాయి అధికారులు, ప్రతివాదులు స్పందించి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయస్థానానికి హాజరై సంబంధింత ఆధారాలతో జవాబు వేసి లీగల్ సర్వీస్ బెంచ్ ద్వారా న్యాయం పొందుటకు సంబంధిత అధికారులు తో పాటు పి ఎల్ సి కేసులు వాది ప్రతివాది తప్పనిసరిగా స్పందించాలి అన్నారు. లేనియెడల చట్టపరంగా లీగల్ సర్వీస్ ద్వారా తగు చర్యలు తీసుకుంటామని న్యాయమూర్తి ఈ సమావేశంలో వెల్లడించారు.ముఖ్యంగా మండల స్థాయి అధికారులు మండలాలలో ఓల్డ్ ఏజ్ హోమ్ ల లో ఉన్నటువంటి వ్యక్తులకు ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలను అందే విధంగా, చర్యలు తీసుకోవాలి, గ్రామాల్లో రైతులకు సీజన్లో ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి సీడ్స్ కానీ, ఎరువులు కానీ సకాలంలో అందే విధంగా చూడాలి, రోడ్లపై మద్యాన్ని సేవించి మద్యం తాగిన మత్తులో వాహనాలు నడిపితే తద్వారా ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదంజరిగే అవకాశం ఉంది కనుక ప్రమాదానికి పాల్పడ్డ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ మరి ఎవరైనా వ్యక్తులు కానీ ఎంతటి వారైనా ఉపేక్షించుటలేదు అని చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు అన్నారు, గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద పేద ప్రజలు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనప్పుడు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ని ఆశ్రయించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో: బార్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ గౌడ్, లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్.చ్. స్వరూపరని, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ శర్మ, నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్,తహసిల్దార్ ఆంజనేయులు,చిలప్ చెడు తహశీల్దార్ సహదేవ్,డిప్యూటీ తాసిల్దార్ శివంపేట్,కౌడిపల్లి ఎం.పీ.డీ.ఓ,ఎం.డి.కలీం ముల్లై,చిలప్ చెడు ఎం.పీ.డీ.ఓ, బి. ఆనంద్, నర్సాపూర్ ఎం.పీ.డీ.ఓ కార్యాలయ సూపర్డెంట్ రామ్మోహన్,శివంపేట్ ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ ఎం.తిరుపతిరెడ్డి,చిలప్ చెడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సింలు,నర్సాపూర్ ఏ.ఎస్.ఐ.ఎం.డి.ముజీబ్,అగ్రికల్చర్ అధికారులు నర్సాపూర్: దీపిక,కౌడిపల్లి:జె.స్వప్న,చిలప్ చెడు:డి.బి.రాజశేఖర్,శివంపేట్ ఎన్.లావణ్య,న్యాయవాదులు ఏ.శ్రీనివాస్, హమీద్ హలీ,వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఏసీబీ వలలో ఎస్సై శంకర్..





సత్యమేవ జయతే,మే 24, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:లంచం తీసుకుంటూ ఓ ఎస్ఐ ఏసీబీ కి చిక్కిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బల్కంపేటకు చెందిన హరి కమల్ బ్యాండ్ సిబ్బంది జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ శుభకార్యానికి హాజరై బ్యాండ్ వాయించారు. కాగా శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారని ఆ బ్యాండ్ కు చెందిన వాహనాన్ని, సామాగ్రిని ఎస్ఐ శంకర్ సీజ్ చేశాడు. ఆ వాహనాన్ని సామాగ్రిని హరి కమల్ బ్యాండ్ సిబ్బందికి తిరిగి ఇచ్చేందుకు 15వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. ఆ మొత్తాన్ని జగద్గిరిగుట్టకు చెందిన నాగేందర్ ను మధ్యవర్తిగా పెట్టుకుని ఆ మొత్తాన్ని తనకు ఇవ్వాలని బాధితున్ని కోరాడు. ఎస్సై వేధింపులు భరించలేక బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. డిమాండ్ మేరకు శనివారం బాధితుడు 15000 రూపాయలను మధ్యవర్తి నాగేందర్ కు అందజేశాడు. నాగేందర్ ఆ మొత్తాన్ని ఎస్ఐ శంకర్ కి అందజేస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# విద్యార్థులు లేరని సాకుతో గురుకులాలు మూసివేత సర్కార్ తగదు

**సాంఘిక సంక్షేమ గురుకుల ఎత్తివేస్తే పోరాటం తప్పదు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు.**





సత్యమేవ జయతే -సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలో ఎత్తివేస్తే పోరాటం తప్పదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఆలోచనలతో విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని 12 జిల్లాలలో సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలను ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు ప్రభుత్వం అనాలచనతో నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. జిల్లాలో రాయికోడు గురుకులాను ఎత్తివేత కొండాపూర్ బైపిసి జహీరాబాద్ ఎమ్మెల్టి సింగూర్ ఒకే హత్నూర ఫార్మా టెక్నాలజీ బైపిసి గ్రూపులో ఎత్తివేతకు ప్రయత్నిస్తుందన్నారు దీంతో సుమారు 560 మంది విద్యార్థులు తీవ్ర నష్టపోతున్నారు కళాశాలల కోర్సులు ఎత్తివేతను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పోరాటాలు తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే హాస్టల్స్ ఓపెనింగ్ అయ్యేనాటికి హాస్టల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శేఖర్,నాయకులు, రవి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని పాఠశాల స్థాయిలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలి


## -కొండాపూర్ మండల విద్యాధికారి దశరథ్





సత్యమేవ జయతే- కొండాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీన ప్రారంభమయిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంయుక్త స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ కాలానుగుణంగా ప్రభుత్వ ఆదేశానుసారంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తెలుగు గణితం ఆంగ్లం పరిసరాల విజ్ఞానం తమ పాఠశాలలో విద్యార్థులందరికి నైపుణ్యాలను మారుతున్న సిలబస్ ఆధారంగా ఉపాధ్యాయులు కూడా తమ మెళకువలను, నైపుణ్యాలను విద్యార్థులకు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కొండాపూర్ మండల విద్యాధికారి దశరథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి జి సంతోషమ్మ, డిఆర్పి సంతోష్ రాజ్ ఎస్ఆర్పి బాలరాజ్ మండల రిసోర్స్ పర్సన్లు సాంబశివుడు,గణేష్ మహేష్ చంద్ర సురేష్, సత్యనారాయణ రామకృష్ణ, మురళీకృష్ణ మండల వనరుల కేంద్ర సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ అనంతయ్య సీఆర్పీలు రమేష్,పి.జ్యోతి, ఆనందం, కే.జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# పులి హత్య కేసులో 30 మంది రిమాండ్..



సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూరు నల్లకుంట వద్ద విద్యుత్ తీగలను అమర్చి పులిని హతమార్చిన కేసులో 30 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి సుశాంత్ సుకుద్దేవ్ బోబాడే తెలిపారు.

ఆయన కథనం ప్రకారం.. పెంచికల్‌పేట్ రెవెన్యూ పరిధిలోని ప్రాంతంలో ఈనెల 14న విద్యుత్ తీగలు అమర్చి పులిని హతమార్చి చర్మం, గోర్లు, మీసాలు, దంతాలు తీసుకెళ్లారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టాం. కేసులో ప్రమేయం ఉన్న 30 మందిని సిర్పూర్ సివిల్ కోర్టులో హాజరుపరుచగా కోర్టు 14 రోజుల జుడిషియల్ కస్టడీ విధించింది. వారిని అసిఫాబాద్ జిల్లా జైలుకు తరలించాం.

అప్పాజీ శ్రీనివాస్, అప్పాజీ వెంకటేష్, ఎల్కర్ శేఖర్, రోహిణి శ్రవణ్, చప్పిడే అశోక్, చాపిడే పవన్ కుమార్, ఎల్కరి ప్రకాష్, బుర్రి వెంకటేష్, కాటేల సాగర్, నికాడి వెంకటేష్, లాత్కరి శ్రీనివాస్, భింకరి వెంకటేష్, బింకరి రంగయ్య, లేగల గోపాల్, రాచకొండ లచ్చయ్య, ఓంర్డె సంతోష్, తుమ్మిడే శ్రీనివాస్, ఎల్కరి సుగుణాకర్, బుర్రి తిరుపతి, ఓంర్డె నారాయణ, లేగల వెంకటేష్, గోమాసి రాజన్న, మడె మధునయ్య, లేగల సత్యనారాయణ, ఎల్లూరి లచ్చన్న, మౌల్కర్ దివాకర్, బిన్కర్ తిరుపతి, తుమ్మిడె సత్తయ్య, పెద్దల నీలయ్య, గావుడె శంకర్ ఉన్నట్లు తెలిపారు.

# చదువుతూనే అభివృద్ధి సాధ్యం.. ఎస్పీ అఖిల్ మహజన్

సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : చదువుతూనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్పీ అఖిల్ మహత్యం అన్నారు. గాదిగూడ మండలం పిప్రి, షేకు గూడ, పూనగూడ గిరిజన గ్రామాల్లో శనివారం నిర్వహించిన పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎస్పీ మాట్లాడారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా అగ్ని వీర్ ఉద్యోగాలకు శిక్షణ ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువకులు పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు ఉద్యోగాలు చేసి ఉపాధి పొందాలని సూచించారు. యువకులను క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.



గిరిజనులు అనారోగ్యానికి గురైతే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు. బాబాల వద్దకు పోయి వ్యాధులకు చికిత్స తీసుకోవద్దని సూచించారు.

ప్రతీ గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ను నియమిస్తున్నామని, ఏమైనా సమస్యలు వస్తే 100 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. యువత మద్యం గంజాయి బానిస కాకుండా ఉండాలని, గంజాయి సాగు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# రెబ్బెనలో ఎండాకాలంలో అంబలి పంపిణీ.. శభాష్

### అనిపించుకుంటున్న వినోద్

సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : ఎండాకాలం ప్రారంభం అయిందంటే చాలు అంబలి పంపిణీ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన దేవర వినోద్ ప్రతీ సంవత్సరం వేసవికాలంలో అంబలి పంపిణీ నిర్వహిస్తూ ఆకలి, దాహార్తిని తీరుస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు. ఇందిరానగర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభు మహంకాళి ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడొద్దని వారికోసం అంబలి



పంపిణీ ప్రారంభించి తర్వాత ఇంద్రానగర్ తో పాటు రెబ్బెన మండల కేంద్రంలో అంబలి పంపిణీ ప్రారంభించి నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యులు తోడ్పాటు అందించడం వల్ల ప్రతీ రోజు 50 నుండి 60 కిలోల జొన్నలను ఉపయోగించి అంబలి తయారుచేసి పంపిణీ చేసే కేంద్రాల వద్దకు పంపించి అంబలి పంపిణీ కొనసాగిస్తున్నారు. సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుండే దేవర వినోద్ కు ఎన్నో అవార్డులు ప్రశంసా పత్రాలు లభించాయి. వేసవికాలం ముగిసే వరకు అంబలి పంపిణీ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# జెన్కో సీఎండీ ని కలిసిన నాయకులు



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర జెన్కో సీఎండీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏస్ హరీశ్ ను రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ విద్యుత్ సౌధలో యూనియన్ సెంట్రల్ అధ్యక్షుడు ఎంఏ వజీర్ ఆధ్వర్యంలో కలిసి సీఎండీకి పూల మొక్కను బహుకరించి శుభకాంక్షలు తెలిపారు.

ఇక్కడ తెలంగాణ ట్రాన్స్ కో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లెం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు అబ్దుల్ తఖీ, నాయకులు సిర్ర అనంద్ కుమార్, అబ్దుల్ ఖాదర్, సుమదురి, కే రవి, కే శ్రీనివాస్, రమేశ్, బాలరాజ్, ఆనంత్రెడ్డి, అభిలాశ్, రాజు, అవినాశ్, హజీమ్ తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా పాఠశాల స్థలాన్ని పరిశీలించిన డిఈఓ వెంకటేశ్వర్లు



సత్యమేవ జయతే:వట్పల్లి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వేల్లి గ్రామం లో ప్రభుత్వం భూమి కాళీ స్థలం లో ఐదు ఎక్కరాల భూమి లో కస్తూర్బా పాఠశాల నిర్మాణం కోసం ఈరోజు డిఇఓ వెంకటేశ్వర్లు పరిశీలించడం జరిగింది. తదనంతరం కే జి బి పాఠశాల కోసం ప్రవేట్ బిల్డింగ్ ను పరిశీలించండము జరిగింది డి ఇ ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలకు ప్రవరి గోడను, కిచెన్, వాచ్ రూములను, కరెంటు, వాటర్ సదుపాయాలు అన్ని ఏర్పాటు చేయాలి అన్ని తెలియజేశాడు వారి వెంబడి ఏ ఎం ఓ వెంకటేశం, నోడల్ ఆఫీసర్ లింబాజీ, జి సి డి ఓ మేడం, ఎం ఆర్ సి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీకి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిన జారండ్ కోర్టు



సత్యమేవ జయతే -జారండ్ జారండ్ బీజేపీ నాయకుడు ప్రతాప్ కటియార్ వేసిన పరువు నష్టం దావాలో రాహుల్ గాంధీకి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిన జారండ్ లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుజూన్ 26వ తేదీ లోపు కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని రాహుల్ గాంధీకి ఆదేశాలు ఇచ్చిన కోర్టు

# 102 మదర్ అండ్ చైల్డ్ అంబులెన్స్ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## - అందులో వెళ్తున్న తల్లి కూతురికి స్వల్ప గాయాలు




సత్యమేవ జయతే- అల్లాదుర్గం అల్లాదుర్గం మండల్ చిల్వర గ్రామం వందర్ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు 102 మదర్ అండ్ చైల్డ్ అంబులెన్స్ నెంబరు %ూ 08 ఖూ% 4956 కు ఢీకొనడంతో అంబులెన్స్ లో ఉన్న కోమటికుంట తాండకు చెందిన చామంతి చామంతి తల్లి జంకి భావి చామంతి యొక్క పాప కి స్వల్ప గాయాలు అవడంతో అంబులెన్స్ లో జోగిపేట్ హాస్పిటల్ కు తరలించారు అంబులెన్స్ డ్రైవర్ గొర్రె కంటి ప్రతాప్ గౌడ్ ఫిర్యాదు పై సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెంబరు టిఎస్ 15 %గ%0159 యొక్క డ్రైవరు పి. రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు



పై ఫోటోలో కనిపిస్తున్న ఒక గుర్తుతెలియని అమ్మాయి వయసు: అందజ 11 సం,లు, ఈ అమ్మాయి కన్నడ భాష మాట్లాడుతుంది, తెలుగు రావడం లేదు, ఆమె శరీరం మీద నలుపు రంగు టీషర్ట్ మరియు నలుపు రంగు ప్యాంటు దరించి, చామన చాయా రంగు, కోలా మొహం తో ఎరుపు మరియు నలుపు రంగు వెంట్రుకలతో ఉన్నది, ఈ అమ్మాయి కోహిర్ మండలం, దిగ్వాల్ గ్రామ శివారులో ఉన్నది, ఈ అమ్మాయిని ఎవరైనా గుర్తించినచో ఈ క్రింది నంబర్స్ కు క చేయగలరు.
ఎస్ఐపి కోహిర్ పిఎస్: 8712656765,
స్టేషన్ రైటర్ సెల్ నెంబర్:9701960985.

సత్యమేవ జయతే
ఆదివారం 25 మే 2025

## పాలీసెట్లో మెరిసిన ఆణిముత్యం సాయి మనోజ్ఞ.

## రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంక్..

## అభినందించిన పలువురు ప్రముఖులు.



సత్యమేవ జయతే. జహీరాబాద్సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని పస్తపూర్ గ్రామానికి చెందిన గొల్ల మనోజ్ఞ శనివారం విడుదల చేసిన పాలిసెట్ పాలిటెక్నిక్ ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంక్ సాధించి సత్తా చాటింది. సాయి మనోజ్ఞ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పలువురు ప్రముఖులు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు..

## హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.ఢిల్లీ: నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరారు.

## రూ.7 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సర్వేయర్



సత్యమేవ జయతే - నిర్మల్
నిర్మల్ : ఓ రైతు వద్ద రూ..7వేలు లచం తీసుకుంటూ ఓ సర్వేయర్ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఈ సంఘటన నిర్మల్ జిల్లా కడెం మండలంలో శనివారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ విజయకుమార్ కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన గుగ్లవత్ ప్రభాకర్ అనే రైతు తన తండ్రి మరణానంతరం 5 ఎకరాల పట్టా మార్పిడీలో భాగంగా కొలతల ప్రొసీడింగ్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. దీనికోసం కడెం మండల రెవెన్యూ సర్వేయర్ ఉమాజీని కలవగా ఎకరానికి రూ.5వేల చొప్పున రూ.25వేలు డిమాండ్ చేసి చివరకు రూ.20వేలతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. అందులో నుండి రూ.12వేలు గత నెల 28న ఇవ్వగా మరో రూ.8 వేల కోసం నిత్యం వేధిస్తున్నాడు. దీంతో బాధితుడు ప్రభాకర్ ఏసీబీని ఆశ్రయించాడు. కాగా శనివారం రూ.7 వేలు బాధితుడు సర్వేయర్‌కు ఇస్తుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. నిందితుడు సర్వేయర్ ను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌కు ఉపాధ్యాయుల సంఘీభావం



సత్యమేవ జయతే - ఆదిలాబాద్
ఆదిలాబాద్ : పాకిస్తాన్ లోని ఉగ్ర శిబిరాల ఏరివేత కోసం భారత త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు భీమారం మండల కేంద్రంలోని ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు. వృత్యంతర శిక్షణ కేంద్రంలో ఉన్న ఉపాధ్యాయులు శనివారం జాతీయ జెండాలతో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని అమరులైన సైనికులకు నివాళులు అర్పించారు.
జమ్మూ,కశ్మీర్ లోని పెహల్గంలో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర ముఠా కాల్పులకు తెగబడి 27 మందిని కాల్చి చంపడం దారుణమైన ఘటన అని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఎంఈవో గోపాల్ రావు , ఎమ్మార్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోబోం..




### .. అధికారిక కార్యక్రమాల్లో కేటీఆర్ ఫోటో పెట్టాల్సిందే

సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల : ప్రజల ఆశీర్వాదంతో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్ ఫోటో అధికారిక కార్యక్రమాలలో పెట్టకపోతే ఇకపై బీఆర్ఎస్ సైనికులు ఊరుకోబోరని బీఆర్ఎస్ నాయకుడు, సర్పంచ్ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు హెచ్చరించారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి కేకే మహేందర్రెడ్డి అధికారిక కార్యక్రమాలలో పాల్గొనడం సిగ్గుచేటని విమర్శించారు. కలెక్టరు అంతగా ప్రేమ ఉంటే మహేందర్రెడ్డిని ప్రైవేటు ప్రోగ్రాంలకు పిలుచుకోవాలని హితవుపలికారు. వడ్ల కొనుగోలు కేంద్రాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాలలో చట్టబద్దంగా గెలిచిన కేటీఆర్ ఫొటో లేకుండా అధికారిక కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటుగా భావిస్తున్నామన్నారు.
కలెక్టర్ హోదాలో ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ నాయకులను అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గంభీరావుపేటలో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ ఫోటో లేదని అడిగిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో బాగంగా నియోజకవర్గంలో జరుగుతున్న అనేక అధికారిక కార్యక్రమాలలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన మహేందర్రెడ్డికి ప్రాధాన్యత కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు.
శని, ఆదివారాల్లో మాత్రమే సిరిసిల్లకు వచ్చే నాయకుడు నేడు కేవలం కాంగ్రెస్ అధికారంలో ఉందని మాత్రమే స్థానికంగా పర్యటిస్తున్నాడని చెప్పారు. బద్దెనపల్లిలో పంచాయితీ కార్యదర్శిపై మహేందర్రెడ్డి అనుచరులు కులపరంగా అవమానపరిచిన కలెక్టర్ కనీసం పట్టించుకోలేదన్నారు. రాబోవు రోజులలో కేటీఆర్ ఫోటో లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే తాము సహించబోమని స్పష్టం చేశారు.
గతంలోనూ అపెరల్ పార్కులో జరిగిన కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుల ఫోటోలు సైతం లేకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రేషన్ దుకాణాల నుండి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వరకు కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మండెపెల్లికి చెందిన వ్యక్తి సౌదిలో ప్రమాదంలో గాయపడితే సొంత ఖర్చులతో బాదితుడికి తీసుకువచ్చిన ఘనత కేటీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెగంని మనోహర్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేటీఆర్ ఫొటో విషయంలో ప్రోటోకాల్ పాటించకపోతే సదరు కార్యక్రమాలన్నింటినీ అడ్డుకుంటామని తెలిపారు.
శాంతిభద్రతకు విఘాతం కలిగించవద్దనే ఉద్దేశ్యంతోనే శాంతియుతంగా ఉంటున్నామని గుర్తుంచుకోవాలన్నారు. అభివృద్ధి విషయంలో కేటీఆర్ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని కొనియాడారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో పూర్తిగా కాంగ్రెస్ కు సంబంధించిన వారికి మాత్రమే కేటాయిస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని, ఇదే నిజమైతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.
బీఆర్ఎస్ యూత్ నాయకుడు సిలువేరి చిరంజీవి మాట్లాడుతూ సిరిసిల్లలో ప్రోటోకాల్ ఎందుకు విస్మరిస్తున్నారో తమకు అర్థం కావడంలేదన్నారు. ఇటీవల సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో స్వయానా సొంత పార్టీకి చెందిన ప్రభుత్వ విప్ ఫోటో లేకపోవడం చర్చనీయాంశమైందన్నారు. మహేందర్రెడ్డికి ప్రజలే ప్రోటోకాల్ ఇచ్చారని కాంగ్రెస్ నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.
కేటీఆర్ నాయకత్వంలో సిరిసిల్ల అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందన్నారు. పదేండ్ల కాలంలో అభివృద్ధితో పాటు శాంతిభద్రతల విషయంలోనూ ముందు వరసలో ఉందన్నారు. నియోజకవర్గంలో మరోసారి ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగితే సదరు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ అడ్డుకొని తీరుతుందని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు శీలం స్వామి, వేముల నరేష్ , మెరుగు తిరుపతి, కిరణ్ బండి జగన్, గుండు ప్రేమ్ కుమార్, భాస్కర్ గౌడ్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## పెనాల్టీ లేకుండా ఆస్తి పనులు చెల్లించండి.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

శ్రీ సత్యమేవ జయతే - పెద్దపల్లి
పెద్దపల్లి : ప్రస్తుత ఆర్థిక స%శీ%వత్సరానికి ( 2025-26 ) సంబంధించిన ఆస్తి పన్ను పెనాల్టీ లేకుండా చెల్లించడానికి జూన్ 30, 2025 వరకు మాత్రమే గడువు ఉన్నందున పన్నుచెల్లింపుదారులు త్వరపడాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసీ) అరుణ శ్రీ కోరారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు ఇంటింటికీ ఆస్తి పన్నుల డిమాండ్ నోటీసుల పంపిణీ ప్రక్రియ మరో మూడు రోజుల్లో ముగియనుందని అన్నారు.
డిమాండ్ నోటీస్ రాకున్నప్పటికీ ఆన్ లైన్ లో లేదా నగర పాలక




సంస్థ కార్యాలయ కౌంటర్, ప్రభుత్వ మీ సేవా కేంద్రాలు, ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారుల వద్ద పన్ను చెల్లించవచ్చని తెలిపారు. జూన్ 30, 2025 తర్వాత ప్రతీనెలా ఆస్తి పన్ను మొత్తం పై రెండు శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ , ప్రభుత్వేతర ఆస్తులు 51,014 ఉండగా 15, 176 ఆస్తులకు సంబంధించి పన్ను ఇప్పటివరకు చెల్లించారని తెలిపారు. మిగిలిన 35, 838 పన్ను చెల్లింపుదారులు కూడా వెంటనే ఆస్తి పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్

### బేకరీలు, రెస్టారెంట్లు, దాబాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

### - నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు రూ.10,500 జరిమానా

### - నిల్వ ఉంచిన ఆహర పదార్థాలు, ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

సత్యమేవ జయతే - కోరుట్ల
కోరుట్ల : రెస్టారెంటుల్లో వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని పలు రెస్టారెంట్లు, బేకరీలు, దాబాల్లో కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెస్టారెంట్లు, బేకరీలు, దాబాల్లో నిల్వ ఉంచిన ఆహర పదార్థాలు, గడువు తీరిన తినుబండారాల ప్యాకెట్లు, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు.




అపరిశుభ్రతమైన వాతావరణంలో తినుబండారాలు విక్రయిస్తున్న షాపు యజమానులకు రూ. 10 వేల 500 జరిమానా విధించారు. రెస్టారెంట్లలో పరిశుభ్రత పాటించాలని, నిల్వ ఉంచిన ఆహర పదార్థాలు వడ్డిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. వ్యాపారులు షాపుల నుంచి వెలువడిన తడి, పొడి, హానికారక చెత్తను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య వాహన సిబ్బందికి అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెకర్లు రాజేంద్రప్రసాద్, బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు మహేష్, మున్సిపల్ సిబ్బంది హేమంత్, జవాన్లు రమేష్, రాజ్ కుమార్,, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల నియామకం

ఆర్ట్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల నియామకం
సత్యమేవ జయతే - హనుమకొండ
హనుమకొండ : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) నూతన ప్రోగ్రాం ఆఫీసర్లను నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కంప్యూటర్ విభాగానికి చెందిన డాక్టర్ శ్రీలత, సంస్కృత విభాగానికి చెందిన డాక్టర్ చందర్, కామర్స్ విభాగానికి చెందిన డాక్టర్.రమేశ్‌లకు ఉత్తర్వులు అందజేశారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులలో జాతీయ భావాన్ని, క్రమశిక్షణ,శ్రమ, విలువ పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమింపబడిన వారిని



# అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేసిన పీఆర్టీయూ

సత్యమేవ జయతే - మెదక్
మెదక్ : పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన అనాధ పిల్లలకు పీఆర్టీయూ అండగా నిలిచింది. తల్లిదండ్రులు లేని గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలకు పాపన్నపేట మండల పీఆర్టీయూ శాఖ రూ. 26వేలను ఆర్థిక సాయం శనివారం అందజేసింది. కుర్తివాడ గ్రామానికి చెందిన లావణ్య, అనురాధ , నవీన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు.
వీరి ముగ్గురికి తల్లిదండ్రులు లేని విషయం తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన సీఆర్పీ దేవయ్య పీఆర్టీయూ నాయకులకు వివరించారు. దీంతో స్పందించిన పీఆర్టీయూ నాయకులు రూ. 26 వేల ను చందాల రూపంలో వసూలు చేసి శనివారం అనాధ పిల్లలకు



అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు,సురేష్ , జిల్లా కార్యదర్శి స్వామి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అంజనాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జనార్దన్, మండల అసోసియేట్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్ , కార్యదర్శి నాగేశ్వర్, జిల్లా బాధ్యులు సాయిలు, మధుసూదన్, సీఆర్పీ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించేది లేదు: నాయిని రాజేందర్



సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : ప్రజలకు అందించాల్సిన వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని చేస్తే సహించేది లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి శనివారం నాడు ఆయన సందర్శించారు. విధుల నిర్వహణ ఇష్టం లేకపోతే సెలవు పెట్టుకుని వెళ్లిపోవచ్చని వైద్యులకు సూచించారు.

ఎంజీఎం పరిస్థితిని ఫోన్‌లో కలెక్టర్‌కు వివరించి, విధులకు హాజరుకాని వైద్యులపై చర్యలు తీసుకోవాలని, ఎంజీఎం ఆవరణలో శానిటేషన్ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా ఉందని సంబంధిత కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసర విభాగంలో యంత్ర పరికరాల పనితీరును పరిశీలించి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. బెడ్స్ పై కనీసం బెడ్ షీట్స్ సైతం ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై వారానికి రెండు రోజులు ఎంజీఎం ఆస్పత్రిని సందర్శిస్తానని వైద్యుల తీరు మార్చుకోవాలని, నిర్లక్ష్యాన్ని అస్సలు సహించమని స్పష్టం చేశారు.

## రైతులకు న్యాయం చేసిన తరువాతనే కొడంగల్ ఎత్తిపోతలను చేపట్టాలి : మాజీ ఎమ్మెల్యే చిట్టెం డిమాండ్

రైతులకు న్యాయం చేసిన తరువాతనే కొడంగల్ ఎత్తిపోతలను చేపట్టాలి : మాజీ ఎమ్మెల్యే చిట్టెం డిమాండ్

సత్యమేవ జయతే - మక్తల్

మక్తల్ : నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విన్నవించారు. చిట్టెం మాట్లాడుతూ ప్రభుత్వం భూత్పూర్ రిజర్వాయర్ నుంచి కొడంగల్‌కు నీటిని తీసుకువెళ్లేందుకు రైతులకు ఎలాంటి సమాచారాలు అందించకుండానే పేదల భూముల్లో ఇష్టం వచ్చిన రీతిలో సర్వేలు చేస్తున్నారని మండిపడ్డారు. సర్వే పేరుతో రైతులను ఇబ్బంది చేయడం విచారకరమని అన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, పూర్తిస్థాయిలో అనుమతులను తీసుకున్న తర్వాతనే ప్రాజెక్టు పనులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మక్తల్ మండలంలోని భూత్పూర్ వద్ద నిర్మించిన రిజర్వాయర్ 1.31 టీఎంసీ సామర్థ్యం మాత్రమే ఉందని, ఇక్కడి నుంచి కొడంగల్‌కు నీటిని ఏ విధంగా తీసుకెళ్తారో సీఎంకు అవగాహన లేదని ఆరోపించారు. భూముల కోల్పోతున్న రైతులకు అడిగినంత నష్టపరిహారాన్ని అందించిన తర్వాతనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరుపున రైతుల పక్షాన అండగా ఉంటామని రైతులకు భరోసా ఇచ్చారు.



## ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 కనీస వేతనం చెల్లించాలి : సీఐటీయూవ



సత్యమేవ జయతే - మహాబుబానగర్

మహాబుబానగర్ : జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 కూలీ చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామాన్ని సందర్శించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26 న నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కార్డులను, రైతు వ్యతిరేక విధానాలను, కూలి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, పని ప్రదేశంలో కూలీలకు వసతులు కల్పించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం, రైతాంగం, వ్యవసాయ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలతో హక్కుల్ని కాపాడుకోవాలని, ప్రభుత్వ విధానాల్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు శంకర్, గోవిందు, మహేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



సత్యమేవ జయతే - మహాబుబానగర్

మహాబుబానగర్ : మండలంలోని బుద్దారం గ్రామంలో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బొడ్రాయి ప్రతిష్టాపనలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తిభావాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్ణాకర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ చెన్నయ్య, నాయకులు శ్రీనివాసులు, జంబులయ్య, మాధవులు, బసిరెడ్డి, హరిచందర్, వెంకన్న, తేజ వర్ధన్, యాదయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై మంత్రి పొంగిలేటికి నిరసన సెగ



సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి శనివారం నిరసన తగిలింది. మండల పర్యటనలో భాగంగా పాతర్లపాడులో రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన చేశాడు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అవకతవకలపై ప్రజలు మంత్రి పొంగిలేటిని నిలదీశారు. అసలైన నిరుపేదలను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయలేదని నిరసన వ్యక్తం చేశారు. ధనవంతులు, అనర్హులకు ఇండ్లు మంజూరు చేశారని ప్రజలు ఆరోపించారు. ఈ విషయమై విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### సీఎం పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమి లేదు : మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



సత్యమేవ జయతే - నారాయణఖేడ్

నారాయణఖేడ్ : సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్ నియోజకవర్గ పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమి లేదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆరోపించారు.. శనివారం నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో చేపట్టిన పనులను మాత్రమే ప్రారంభించి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో చేపట్టాల్సిన పనుల గురించి సీఎం ప్రస్తావించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధి విషయంలోనూ సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వకుండా ప్రయత్నం చేస్తానని ప్రకటించడంపై విచారం వ్యక్తం చేశారు. గతంలో సీఎం కేసీఆర్ బసవేశ్వర ఎత్తిపోతల పథకం పనుల ప్రారంభానికి నారాయణఖేడ్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంలో మున్సిపాలిటీకి రూ.25 కోట్లతో పాటు, ప్రతి పంచాయతీకి రూ.20 లక్షల నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి నెరవేర్చని కారణంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని ఆరోపించారు. వేదికపై సీఎం ప్రసంగిస్తున్న సమయంలోనే ప్రజలు వెళ్లిపోవడమే దీనికి నిదర్శనమన్నారు. సీఎం సభ అట్టర్ ప్లాప్ అయిందన్నారు. కాంగ్రెస్ పాలన సజావుగా ఉందనే నమ్మకం కాంగ్రెస్ నాయకులకు ఉంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించి ఉప ఎన్నికలు జరపాలని సవాల్ విసిరారు. వచ్చే ఏ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు బుద్ధి చెపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో నాయకులు ఎంఏ నజీబ్, ఆహీర్, పరశురామ్, ముజామిల్, విఠల్‌రావు, జగదీశ్వర్‌చారి, లక్ష్మణ్‌నాయక్, ఉబేద్, ప్రశాంత్‌సాగర్ ఉన్నారు.

## టీటీఎల్ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చెన్నమల్ల చైతన్య ఏకగ్రీవం



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : తెలంగాణ టీచర్స్, లెక్చరర్స్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమకారుడు, తెలుగు ఉపన్యాసకుడు చెన్నమల్ల చైతన్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీటీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాసం రత్నాకర్ పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఓ హోటల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేటు టీచర్ల లెక్చలర్లకు, యాజమాన్యాలకు నూతన జిల్లా అధ్యక్షుడు అనుసంధానంగా పనిచేయాలని, జిల్లాలోని టీచర్స్, లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి నూతన అధ్యక్షుడు చైతన్య కృషి చేస్తారని పేర్కొన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడు చైతన్య తన ఎన్నిక పట్ల మాసం రత్నాకర్, వంగపల్లి రాజేశ్వర్, సముద్రాల లింగారావు, ఊట్కూరి రామచంద్ర రెడ్డి, టీటీఎల్ఎఫ్ కుటుంబ సభ్యులకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నీర్ల సతీష్, కుందేటి సత్యనారాయణ, బోడ కుంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి.. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని భాస్కర్ రావు భవన్ కు విచ్చేసిన ఆయన మాట్లాడారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో పార్టీని మరింత బలమైన రాజకీయ శక్తిగా ముందుకు తీసుకెళ్తామని, వామపక్ష భావజాలన్నీ అంతం చేయడం ఎవరి తరం కాదని వెంకటరెడ్డి పేర్కొన్నారు.

దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మావోయిస్ట్ నేతలను ఎన్కౌంటర్ పేరుతో చంపుతూ పైచాచిక ఆనందాన్ని పొందుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆరోపించారు. మావోయిస్ట్ పార్టీ ప్రభుత్వం తో శాంతి చర్చలు జరుపుతామని ఆయుధాలను పక్కన పెట్టి కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత నక్సలైట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం హేయమైన చర్య అని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉగ్రవాదాన్ని అంతం చేయడం లో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చడానికే ఆపరేషన్ కగార్ ను చేపట్టిందని తెలిపారు. అలాగే సీపీఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్లో చండీఘడ్, తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఆగస్టు లో మేడ్చల్ జిల్లాలో జరుగన్నాయని ఆలోపు శాఖ, పట్టణ, మండల జిల్లా మహాసభలు పూర్తి చేయాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకరన్న, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడారు.

ఈ సమావేశం లో జిల్లా సహాయ కార్యదర్శి గోసిక మోహన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె కనకరాజ్, తాళ్లపెల్లి మల్లయ్య, కొడం స్వామి, నాయకులు లక్ష్మణ్, మర్కా పూరి సూర్య, రేణుకుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, తాళ్ళ పెల్లి సురేందర్, మాతంగి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ వెంకటస్వామి కుటుంబాన్ని కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలి.. ఐఎన్టీయూసీ డిమాండ్



సత్యమేవ జయతే - గోదావరిఖని

గోదావరిఖని : కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కి పాల్పడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబాన్ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సింగరేణి ఐఎన్టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాసు మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయ చక్రం తిప్పినట్లు చెప్పుకునే గడ్డం కుటుంబం, పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తూ కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీకి హాని కలిగించే విధంగా వ్యవహరిస్తుండటం తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు. ఒకవైపు అజాత శత్రువుగా పేరుగాంచిన, గొప్ప ప్రజానేత అయిన మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం గడ్డం కుటుంబం రాజకీయ పతనానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. తమ రాజకీయ జీవితాన్ని పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి అంకితమిచ్చిన శ్రీధర్ బాబు, కులాలు, వర్గాలతో సంబంధం లేకుండా అనేక మంది యువతకు నాయకత్వాన్ని అందిస్తూ గ్రామస్థాయి నుంచి పట్టణ అభివృద్ధి వరకు అనేక ఘన విజయాలను సాధించినట్లు పేర్కొన్నారు.

ఎస్సి వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన సమయంలో పార్టీకి చిత్తశుద్ధితో పనిచేయాల్సిన ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, ఎంపీ వంశీకృష్ణ పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనడం బాధాకరమన్నారు. పెద్ద పారిశ్రామికవేత్తలుగా తమను తాము చెప్పుకునే గడ్డం కుటుంబం దేశవ్యాప్తంగా 12 తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నా.. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్కటైనా స్థాపించకపోవడం దారుణమని పేర్కొన్నారు.




%ళి12:40 ాావీ, 5/25/2025రి% ం91 91213 73951: మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు : కేపీ వివేకానంద
సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచించారు. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కార్యాలయంలో శనివారం నాడు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ.. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని అన్నారు. ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలని సూచించారు. అదే సమయంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సకాలంలో పనులను పూర్తి చేయాలన్నారు.
%ళి12:40ాావీ, 5/25/2025రి% ం91 91213 73951: ఎండ్




అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి: ఉప్పల్ ఎమ్మెల్యే
సత్యమేవ జయతే - ఉప్పల్
ఉప్పల్ : హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని భక్షిగూడ, కృష్ణానగర్ కాలనీలో రూ.33.50 లక్షల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం నాడు ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే రాఘవేంద్ర నగర్ అల్ అక్సా మసీదు రోడ్డు, చర్చ్ రోడ్డు లో కొత్తగా 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆ టాటా స్టాక్‌తో కష్టాలకు టాటా..

## ఐదేళ్లల్లో నమ్మలేని రాబడి



ఇటీవల కాలంలో ప్రజల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా యువత చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కాకుండా వివిధ కంపెనీల స్టాక్స్ కొనుగోలు చేస్తూ రిస్క్ అయినా పర్లేదని పెట్టుబడులకు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ ప్రముఖ కంపెనీ టాటాకు సంబంధించిన స్టాక్‌లు మంచి రాబడినిచ్చాయి.
టా టెలీ సర్వీసెస్ మహారాష్ట్ర (టీటీఎంఎల్) మరోసారి మార్కెట్ దృష్టిని ఆకర్షించింది. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో దాని స్టాక్ మంచి రాబడినిచ్చింది. గత ఐదు సంవత్సరాలుగా పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించడంలో పేరు పొందిన టీటీఎంఎల్ గత రెండు సెషన్లలో ఏకంగా 30 శాతం రాబడిని ఇచ్చింది. ముఖ్యంగా ఈ మల్టీబ్యాగర్ స్టాక్ తన అప్‌వర్డ్ ట్రెండ్‌ను కొనసాగించింది. శుక్రవారం కూడా ఈ ఎన్ఎస్ఈలో 2 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. ముఖ్యంగా మార్కెట్ సెంటిమెంట్ బాగా ఉండడంతో టీటీఎంఎల్ షేర్లు బాగా పెరిగాయి. నిఫ్టీ 204 పాయింట్లు తగ్గి 24,610 వద్ద ముగిసింది.
విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు కూడా ఈ స్టాక్ కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మార్చి 2025తో ముగిసిన త్రైమాసికంలో ఎఫ్ఐఐలు టాటా టెలిసర్వీసెస్ మహారాష్ట్రలో తమ వాటాను 2.5 శాతానికి పెంచుకున్నారు. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఇప్పుడు రూ.15,000 కోట్లను అధిగమించింది. ఇటీవల 150 బిలియన్ల టాటా గ్రూప్‌నకు సంబంధించిన హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ లిమిటెడ్, నష్టాల్లో ఉన్న దాని టెలికాం అనుబంధ సంస్థ టాటా టెలిసర్వీసెస్ లిమిటెడ్ (టీటీఎస్ఎల్)కి కొత్త మూలధనాన్ని చొప్పించవచ్చని నివేదికలు వెలువడింది. దీంతో పెట్టుబడిదారులు టీటీఎంఎల్ స్టాక్స్‌ను కొనుగోలుకు ముందుకు వచ్చారు.

గత ఐదు సంవత్సరాలలో టాటా టెలీసర్వీసెస్ మహారాష్ట్ర పెట్టుబడిదారులకు 2,900 శాతం రాబడిని అందించింది. గత ఆరు నెలల్లో ఈ స్టాక్ 15 శాతం లాభపడింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారుడు ఇప్పుడు వారి పెట్టుబడి విలువ రూ. 2,981,132గా మారింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ స్టాక్ విలువ కేవలం రూ. 2.65గా ఉండేది. ఇప్పుడు అది రూ. 79.45కి పెరిగింది. టీటీఎంటల్ స్టాక్ 5-రోజుల, 10-రోజుల, 20-రోజుల, 30-రోజుల, 50-రోజుల, 100-రోజుల, 150-రోజుల, 200-రోజుల సింపుల్ మూవింగ్ యావరేజ్‌ల కంటే ఎక్కువగా ట్రేడవుతోందని నిపుణులు చెబుతున్నారు.

# మళ్లీ కరోనా పంజా



కొన్ని నెలల నిశ్శబ్దం తరువాత దేశంలో మహమ్మారి మళ్లీ పంజా విసురుతోంది. మహారాష్ట్ర లోని థానేలో శనివారం కొవిడ్‌తో ఒకరు మృతి చెందారు. తీవ్రమైన డయాబెటిస్‌తో బాధపడుతున్న 21ఏళ్ల వ్యక్తి సహరుగ్మతలతో కల్వా లోని టిఎంసికి చెందిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆస్పత్రిలో శనివారం ఉదయం మృతి చెందారని టిఎంసి ప్రకటించింది. డయాబెటిస్ సంబంధిత సమస్యలతో ఆ వ్యక్తి గురువారం ఆస్పత్రిలో చేరారని, శుక్రవారం రాత్రి పరీక్షలో కొవిడ్ 19 సోకినట్టు తేలిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిరుద్ధ మాల్‌గావోంకర్ వెల్లడించారు. కొవిడ్ పరిస్థితిపై టీఎంసీ సమీక్షసమావేశం నిర్వహించింది. థానేలో మొత్తం 18 క్రియాశీల కొవిడ్ రోగులను గుర్తించడమైందని వీరిలో ఒకరు మాత్రమే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, మిగతా వారు ఇంటివద్దనే ఐసొలేషన్‌లో ఉంటున్నారని టిఎంసి వివరించింది. వీరి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొంది. ఢిల్లీ వంటి కేంద్ర పాలిత ప్రాంతాలతోపాటు మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక , ఆంధ్ర వంటి రాష్ట్రాల్లో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో తాజాగా ఈ నెల కొవిడ్ కేసులు బయటపడ్డాయి.
మూడేళ్ల తరువాత మొట్టమొదటసాదేశ రాజధాని ఢిల్లీలో 23 కేసులు నమోదు కాగా బీజేపీ ప్రభుత్వం అప్రమత్తమై ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్లు, వాక్సిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఇప్పుడు వ్యాపిస్తున్న ఈ వేరియంట్ సాధారణమైన ఇన్‌ఫ్లుయెంజా వంటిదని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆరోగ్య మంత్రి పంకజ్ సింగ్ సూచించారు. రోజువారీ ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇల్‌నెస్ (ఐఎల్ఐ), సివియర్ రెస్పిరేటరీ ఇల్‌నెస్ (ఎస్ఏ ఆర్ఐ) వంటి వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసులను హెల్త్ డేటా ప్లాట్‌ఫారమ్‌లో అప్‌లోడ్ చేయాలని ఢిల్లీ ప్రభుత్వం ఆస్పత్రులకు సూచించింది. ఢిల్లీఎన్‌సిఆర్ సిటీలు నొయిడా, ఘజియాబాద్‌ల్లో కూడా కొవిడ్ కేసులు నమోదయ్యాయి. శనివారం నొయిడాలో 55 ఏళ్ల మొట్టమొదటి కొవిడ్ రోగిని గుర్తించారు. ఘజియాబాద్‌లో ఇప్పటివరకు నాలుగు కేసులు నమోదయ్యాయి. దేశం మొత్తం మీద గరిష్టంగా కేరళలో 273 కేసులు బయటపడ్డాయి. కేరళ లోని అన్ని జిల్లాల్లో పర్యవేక్షణ పెంచాలని ఆరోగ్యమంత్రి ఆదేశించారు. ఆస్పత్రుల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలని సూచించారు.
జలుబువంటి లక్షణాలు కనిపించినా మాస్కులు ధరించాలన్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో కొవిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయి. 35 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో హొస్కోట్‌కు చెందిన తొమ్మిది నెలల పసిపాప ఉంది. ఎవరైతే సివియర్ ఎక్యూట్ రెస్పిరేటరీ ఇల్‌నెస్ (ఎస్ఏ ఆర్ఐ) తో బాధపడుతున్నారో వారు పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. మహారాష్ట్రలో కొవిడ్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి. ముంబైలో ఇంతవరకు 95 కేసులు నమోదయ్యాయి. అయితే ఆస్పత్రుల్లో చేరిన వారు మాత్రం తక్కువగానే ఉన్నారు. 16 మంది మాత్రమే ఆస్పత్రి పాలయ్యారు. మహారాష్ట్ర లోని థానేలో గత మూడు రోజుల్లో 10 కేసులు నమోదయ్యాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కేసులు పెరగకపోయినా, వ్యాక్సిన్లు, పిపిఇ కిట్లు, ట్రిపిల్‌లేయర్ మాస్కులు, తదితర అవసరాలు తగినంతగా అందుబాటులో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రులను ఆదేశించింది. కేసులు నమోదవుతున్నప్పటికీ, తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది.
కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ ఎన్‌బీ.1.8.1 ఎల్‌ఎఫ్7లను భారత్‌లో గుర్తించినట్టు ఇండియన్ సార్స్ కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ 1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయటపడగా, ఎల్ ఎఫ్ .7 కు సంబందించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్టు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. ఇటీవల కాలంలో ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనా లోనూ కొవిడ్ 19వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్ , దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1ఉపరకాలైన ఎల్‌ఎఫ్.7, ఎన్‌బీ .1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కుకారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం, వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.

# ప్రీ అప్రూవ్డ్ లోన్స్ అంటే ఏంటి? అర్హతలు

%ాతీవ-ాజూజూతీశీజవ ాశ్శీఅ%: ముందుగా మీకు ఆమోదించిన రుణానికి ప్రాసెసింగ్ సమయం చాలా తక్కువగా ఉంటుంది. రుణాన్ని ముందుగానే ఆమోదించారు కాబట్టి.. మీ ప్రాథమిక వివరాలు రుణదాత వద్ద ఉంటాయి. అందుకే చాలావరకు ప్రాసెస్ ముందుగానే పూర్తవుతుంది. మీరు కేవలం వారు అడిగిన..సాధారణంగా చాలా మందికి డబ్బు అవసరం ఉంటుంది. ఇంటి కొనుగోలు, ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు నుంచి రుణం కోసం దరఖాస్తు చేసుకుంటాము. అయితే రుణం రావాలంటే కొన్నిఅర్హతలు తప్పనిసరి. అందుకు సిబిల్ స్కోర్ ఉండాల్సిందే. సిబిల్ లేకుంటే లోన్ రావడం కష్టం. అయితే కొన్ని సందర్భాలలో సిబిల్ లేకున్నా రుణాలు అందుతాయి.
్యాంకు వెళ్లాల్సిన పని లేకుండా ఎక్కువ డాక్యుమెంటేషన్ లేకుండా కొంత మందికి బ్యాంకులు వ్యక్తిగత రుణాలను ఇస్తుంటాయి. వాటిని ప్రీ అప్రూవ్డ్ లోన్స్ అంటారు. అంటే ముందుగా ఆమోదించిన వ్యక్తిగత రుణం అని అర్థం. ఇలాంటి లోన్ మీకూ మంజూరు అయ్యిందంటూ%ఔ% బ్యాంక్ ఎగ్జిక్యూటివ్‌ల నుంచి మెసేజ్‌లు, కాల్స్ వస్తుంటాయి. మీకూ ఇలాంటి లోన్లకు సంబంధించిన కాల్స్, మెసేజ్‌లు గతంలో వచ్చే ఉంటాయి. అసలేంటీ ప్రీ అప్రూవ్డ్ లోన్స్, వాటిని తీసుకోవడం మంచిదేలా..? ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలుసుకుందాం.

రుణదాత మీకు కాల్ చేసి, ముందుగా ఆమోదించిన రుణం లేదా తక్షణ ఆమోదం పొందిన రుణానికి మీరు అర్హులని చెప్పారంటే, దాని అర్థం వారు మీ ప్రొఫైల్ సమాచారాన్ని పరిగణలోకి తీసుకుని మీకు రుణం ఇవ్వడానికి ముందుకొచ్చారని అర్థం. అంటే మీ ఆదాయం, చెల్లింపుల చరిత్ర, బ్యాంకు ఖాతాకు సంబంధించిన డెబిట్ / క్రెడిట్లు, సిబిల్ స్కోర్ తదితర విషయాలను పరిగణలోకి తీసుకొని మీకు రుణం ఇవ్వాలని అనుకుంటే లోన్ ఆఫర్ చేస్తారు. ఇలా ముందుగా ఆమోదించిన రుణాలకు చాలావరకు సెక్యూరిటీ ఉండదు.మంచి క్రెడిట్ స్కోరు ఉన్న వారికి.. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ లేదా ఫిన్‌టెక్ లెండర్లు రుణాలను మంజూరు చేస్తారు. ఒకవేళ మీకు ఇలాంటి ఫోన్‌కాల్స్ వచ్చినట్లయితే మీ అవసరాన్ని బట్టి రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీకు ఫోన్ కాల్ వచ్చినంత మాత్రాన ఖచ్చితంగా రుణం పొందుతారని అనుకోవద్దు. అప్పు తీసుకోవడంలో కేవలం మొదటి స్టెప్ మాత్రమే పూర్తి చేసినట్లు అని గుర్తించాలి.

ఇంకో విషయం గమనించాల్సింది ఏమింటంటే.. ముందుగా ఆమోదించిన రుణానికి సమయ పరిమితి ఉంటుంది. ఒకవేళ ఇలా మీరు రుణం తీసుకున్నట్లయితే దానిని కేవలం కొన్ని నెలల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఎక్కువగా ఆరు నెలలుగా ఉంటుంది. అలాగే ముందుగానే ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి.



ఇలాంటి రుణాలకు అర్హత ఏమిటి: ముందుస్తు రుణాలను ఆమోదించేందుకు దీర్ఘకాలం పాటు బ్యాంకుతో సంబంధాలు కొనసాగించడం, మంచి క్రెడిట్ స్కోరు, బ్యాంకు బ్యాలెన్స్ నిర్వహణ, పొదుపు చరిత్ర, ఆదాయం, తీసుకున్న రుణం తిరిగి చెల్లించడంలో ఉత్తమ రికార్డు వంటివి ఉండటం ఎంతో ముఖ్యమని గుర్తించుకోండి. దీంతోపాటు నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా అర్హతను పరిశీలిస్తారు బ్యాంకు అధికారులు.
ఎలాంటి పత్రాలు అవసరం..సాధారణంగా బ్యాంకులు, వారి ఖాతాదారులకు ముందుగా ఆమోదించిన రుణాలను ఆఫర్ చేస్తాయి. అందువల్ల చాలా తక్కువ లేదా అసలు ఎలాంటి డాక్యుమెంటేషన్ లేకుండా రుణాలను మంజూరు చేసే అవకాశాలుంటాయి. ఒకవేళ మీరు బ్యాంకు ఖాతాదారుడు కాకపోతే రుణదాత మీ ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్లు, మూడు నెలల శాలరీ స్లిప్‌లు, అడ్రస్ ప్రూఫ్ కోసం ఆధార్, పాన్ కార్డు వంటి ఐడీ ప్రూఫ్‌లు అడుగుతారు.
ప్రాసెసింగ్ సమయం తక్కువ: ముందుగా మీకు ఆమోదించిన రుణానికి ప్రాసెసింగ్ సమయం చాలా తక్కువగా ఉంటుంది. రుణాన్ని ముందుగానే ఆమోదించారు కాబట్టి.. మీ ప్రాథమిక వివరాలు రుణదాత వద్ద ఉంటాయి. అందుకే చాలావరకు ప్రాసెస్ ముందుగానే పూర్తవుతుంది. మీరు కేవలం వారు అడిగిన పత్రాలను సమర్పిస్తే సరిపోతుంది. రుణం త్వరగా అందే అవకాశాలు ఉంటాయి. దీనివల్ల ప్రాసెసింగ్ సమయం తగ్గడంతో పాటు ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది.
ముందుగా ఆమోదించిన రుణానికి తక్కువ వడ్డీ: చాలా సందర్భాలలో ముందుగానే ఆమోదించిన రుణాలకు తక్కువ వడ్డే ఉంటుంది. ఎందుకంటే మంచి క్రెడిట్ స్కోర్, ఖాతా స్థితిగతులు, స్థిర డిపాజిట్లు ఉన్న వారికే ముందుగా ఆమోదం పొందిన రుణాలను అందిస్తాయి. అలాంటి వారు డీఫాల్ట్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి కాబట్టి వారికి బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లకే రుణాన్ని అందిస్తాయి.
రుణాలను చెల్లించే సమయం: ముందుగా ఆమోదించిన రుణాలను తిరిగి చెల్లించేందుకు కావలసిన సమయాన్ని రుణ గ్రహీత ఎంపిక చేసుకోవచ్చు. చాలా బ్యాంకులు డబ్బులు తిరిగి చెల్లించేందుకు 12 నెలల నుంచి 60 నెలల వరకు సమయాన్ని ఇస్తుంటాయి.
దరఖాస్తు చేయడం ఎలా? ముందుగానే ఆమోదించిన రుణాలకు మీరు బ్యాంకు ప్రతినిధిని సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పిస్తే సరిపోతుంది. నిబంధనల ప్రకారం అన్ని పూర్తయిన తర్వాత మీ రుణ డబ్బులు నేరుగా మీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు.
ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేస్తుకోవచ్చు

ముందుగా మీ నెట్ బ్యాంకింగ్ ఖాతాలో లాగిన్ అవ్వాలి.
రుణ విభాగంలోని 'ప్రీ అప్రూవ్‌డ్ లోన్స్'ను ఎంపిక చేసుకోవాలి.
'అప్లై నౌ' పై క్లిక్ చేయాలి.
పాప్ అప్‌లో మీరు తీసుకునే రుణ రకాన్ని ఎంపిక చేసుకుని 'అప్లై నౌ' పై క్లిక్ చేయాలి.
ఫామ్‌ను పూర్తిగా పూరించాల్సి ఉంటుంది.

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు పండగే..జీతం మూడు రెట్ల పెంపు


మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా జీవన వ్యయాలు ఏటా క్రమంగా పెరుగుతూ ఉన్నాయి. ఇంటి అద్దెలు, నిత్యావసరాల ధరలు, కూరగాయలు, ఇతర ఖర్చులు ఎక్కువవుతున్నాయి. అదే సమయంలో వచ్చే ఆదాయం తక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికే కేంద్రం వేతన సంఘాలను ఏర్పాటు చేస్తుంది. వాటి సిఫారసుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల సొమ్ములను పెంచుతుంది.
%ఇటీవల 8వ వేతన సంఘం సిఫారసుల కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈసారి 2.86 ఫిట్ మెంట్ ఉంటుందని భావిస్తున్నారు. ఇది నిజమైతే వారి బేసిక్ వేతం మూడు రెట్లు పెరుగుతుంది. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ద్రవ్యోల్బణం, ఉద్యోగుల అవసరాలు, ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని వేతన సంఘం సిఫారసులు చేస్తుంది. దానికి అనుగుణంగా ఉద్యోగుల జీతం, పెన్షన్ ను పెంపుదల చేస్తారు. ప్రస్తుతం 8వ వేతన సంఘంలో ఫిట్ మెంట్ ఫ్యాక్టర్ పై అధికార ప్రకటన ఏమీ రాలేదు. కానీ అది 2.60 నుంచి 2.86 మధ్య ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ప్రభుత్వ ఉద్యోగులు బేసిక్ జీతం మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది.



సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒక్కసారి వేతన సంఘాలను నియమిస్తారు. వాటి సిఫారసుల ఆధారంగా ఉద్యోగుల జీతాలను పెంచుతారు. ఇలాగే 2006లో 6వ సంఘం, 2016లో 7వ వేతన సంఘాలను ఏర్పాటు చేశారు. 6వ వేతన సంఘం సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మినిమమ్ బేసిక్ జీతం రూ.2750 నుంచి 7 వేలకు, 7వ సంఘం నివేదిక ప్రకారం రూ.7 వేల నుంచి రూ.18 వేలకు పెరిగింది.
మన దేశంలో సుమారు 8 ఏళ్లుగా జీవన వ్యయం బాగా పెరిగిపోయింది. ఢిల్లీ, జైపూర్, భోపాల్, లక్నో వంటి నగరాల్లో ఇంటి అద్దెలు 40 నుంచి 60 శాతం పెరిగాయి. గత పదేళ్లలో ప్రైవేటు పాఠశాలల ఫీజులు 80 శాతం కన్నా ఎక్కువయ్యాయి. ఇక లీటర్ పెట్రోలు ధర రూ.65 నుంచి రూ.100కు పైగా చేరింది. వైద్య ఖర్చులైతే జేబులను ఖాళీ చేస్తున్నాయి. సీజీహెచ్ ఎస్ కవరేజీ ఉన్నప్పటికీ చాలామంది ఇప్పుడు నెలకు రూ.3 వేల నుంచి రూ.పది వేలు ఖర్చు చేస్తున్నారు. నిత్యావసరాలు, కూరగాయలు ధరల పెరుగుదల గురించి చెప్పనవసరం లేదు.
%ఉబర్‌లో అడ్వాన్స్‌డ్ టిప్స్.. సెంట్రల్ కన్స్యూమర్ నోటీసు జారీ!
8వ ఆర్థిక సంఘం నివేదికలో 2.86 ఫిట్ మెంట్ ఇస్తే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు భారీగా జీతాలు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకు మూల వేతనం రూ.20 వేలు వస్తుందనుకోండి. దాన్ని 2.86 శాతంతో గుణిస్తే రూ.57,200కు చేరుతుంది. అంటే దాదాపు మూడు రెట్లు జీతాలు పెరుగుతాయి. అయితే దీనిపై ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందనే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఉద్యోగులందరూ తమకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం లభిస్తుందని భావిస్తున్నారు.

# సాయి సందేశం 'సబ్‌కా మాలిక్ ఏక్'

**సబ్‌కా మాలిక్ ఏక్ అన్న సందేశంతో యావత్ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన సాయి భగవాన్ మందిరం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా షిర్డిలో ఉంది. ఫకీర్ అవతారంలో అనేక మహిమలు ప్రదర్శించిన సాయినాథుడు ఇప్పటికీ సమాధి నుంచే భక్తులకు అభయమిస్తాడని అసంఖ్యాక సాయి భక్తుల నమ్మకం. సాయి మందిరాన్ని దర్శించుకునేందుకు రోజు వేలాది భక్తులు షిర్డికి వస్తుంటారు.**




**శ్రద్ధ, సబూరి ..** శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, సబూరి అంటే ఓర్పు, సాధన సందేశాలతో మానవాళికి అమూల్యమైన శాంతి సందేశాన్ని ఇచ్చారు. సాయినాథుడు ఎక్కడ జన్మించారు అన్న అంశంపై వేర్వేరు వాదనలు ఉన్నాయి. అహ్మద్‌నగర్ జిల్లాలోనే 19 శతాబ్దంలో జన్మించినట్టు కొందరు పర్భానీ జిల్లాలో జన్మించినట్టు మరికొందరు పేర్కొంటారు. అయితే ఈ వాదనలను పక్కనబెడితే హిందూ, ముస్లింల మధ్య సఖ్యతకు కృషి చేసిన మహనీయుల్లో ఆయన అగ్రగణ్యుడు.

షిర్డిలోని పాత మసీదు మందిరాన్నే తన నివాసంగా చేసుకొని మత సామరస్యత కోసం శ్రమించారు. ఇప్పుడు ఆ మందిరాన్ని ద్వారకామాయిగా పిలుస్తున్నారు. సమాధి మందిరం పక్కన ఉన్న గురుస్థానంలో ఆయన కూర్చొని ఉండేవారు. తొలిసారిగా 1854లో బాలసాయిని వీక్షించిన గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ ధ్యానంలో ఉండే సాయిని అనేక ప్రశ్నలు అడిగేవారు. అనంతరం ఆయన కొంతకాలం కనిపించలేదు.

**ఆవో సాయి..** షిర్డి గ్రామంలోని ఖండోబా మందిరంలో మహాల్సాపతి పూజారిగా ఉండేవారు. ఒకసారి సాయి ఆ గ్రామంలోకి తిరిగి ప్రవేశించారు. ఆయనను చూసిన మహల్సాపతి ఆవో సాయి అని ఆహ్వానించారు. దీంతో ఆయన నామం సాయిగా స్థిరపడింది. భగవంతునికి ఎలాంటి పేర్లు ఉండవు. భక్తులు ఏ పేరుతో పిలిస్తే పలుకుతారు అదే రీతిలో సాయిబాబాగా ప్రఖ్యాతిచెందారు. సాయి మహిమలను వీక్షించిన అనేక మంది ఆయన శిష్యులుగా మారారు. మహాల్సాపతి, శ్యామ, హరి సీతారాం, దామోదర్... తదితరులు ఆయన శిష్యగణంలో ఉండేవారు. స్వామివారి మహిమలు దేశమంతటా వ్యాపించడంతో అనేకమంది భక్తులు షిర్డికి రావడం ప్రారంభించారు. 1918లో ఆయన సమాధి చెందారు.

అయితే సమాధి నుంచే భక్తులను అభయమిస్తుంటాను అన్న ఆయన దివ్య వ్యాఖ్యల ఫలితంగా షిర్డిక్షేత్రం భక్తజన క్షేత్రంగా మారిపోయింది.

**సమాధిమందిర నిర్మాణం:** బాబా భక్తులలో నాగ్‌పూర్‌కు చెందిన గోపాల్‌రావు బూటి ఒకరు. ఆయన కలలో స్వామి కనిపించి తనకు సమాధి మందిరాన్ని నిర్మించమని కోరారు. దీంతో బూటి ఆయనకు మందిరాన్ని నిర్మించారు. అదే మనం నేడు చూస్తున్న సమాధి మందిరం. షిర్డి ప్రవేశమే అన్ని పాపాలకు పరిహారం అన్న బాబా సూక్తికి అనుగుణంగా రోజు వేల మంది భక్తులు సాయి సన్నిధానానికి వస్తుంటారు. మందిర ప్రవేశంతోనే స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షిస్తూ దివ్యానుభూతి చెందుతారు. ద్వారకామాయితో పాటు చావడి, గురుస్థానం, నందదీప్, లెండి గార్డెన్స్... తదితర ప్రాంతాలను మనం చూడవచ్చు. ఈ ప్రదేశాల్లో సాయి నడియాడిన అంశం మనకు గుర్తుకు వస్తే మనస్సులో ఆధ్యాత్మిక భావన అలముకుంటుంది. సాయి సంస్థాన్ వారు బాబా వస్తువులతో ప్రత్యేకంగా ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వీటిని కూడా వీక్షించవచ్చు.

**వసతి సౌకర్యం ...**

సంస్థాన్ వారు అనేక వసతి సముదాయాలను నిర్వహిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ ద్వారా ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చు,

ప్రైవేటు వసతి గృహాలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు వారి ఆర్థిక స్థోమతకు తగినట్టుగా గదులను తీసుకోవచ్చు.

**ఎలా చేరుకోవచ్చు ..**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి షిర్డికి రైలు, బస్సు సౌకర్యముంది.

హైదరాబాద్ నుంచి అజంతా ఎక్స్‌ప్రెస్, సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. అజంతా ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లేవారు నాగర్‌సోల్ స్టేషన్‌లో దిగాలి. అక్కడ నుంచి షిర్డికి అనేక వాహనాలు ఉంటాయి. సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లో వెళితే నేరుగా షిర్డి చేరుకోవచ్చు.

షిర్డి సమీపంలో విమానాశ్రయాన్ని నిర్మించారు. ఇప్పటికే పలు విమాన కంపెనీలు సర్వీసులను అందిస్తున్నాయి.


ఔరంగాబాద్ విమానాశ్రయంలో దిగి వాహనాల ద్వారా షిర్డి చేరుకోవచ్చు.

# శ్రీ అరవిందుల తత్త్వ దర్శనం!



సాధన త్రికరణ శుద్ధిగా వుంటే యోగమార్గంలో ఫలితం నూరు శాతం లభిస్తుంది. 1926లో ఇవాళ్టి (24 నవంబర్) రోజున రాత్రి 8 గంటల వేళ శ్రీకృష్ణుడు నేరుగా నడిచి వచ్చి శ్రీ అరవిందుని హృదయంలోకి ప్రవేశించాడు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు పరమాత్మ అక్కడే నివాసమున్నాడు. ప్రతి సంవత్సరం '24 నవంబరు'ను శ్రీ అరవిందాశ్రమం వారు 'సిద్ధిదినం'గా పాటిస్తారు. నిజానికి ఈ రోజును 'శ్రీకృష్ణారవింద సంయోగ దినం'గా భావించాలి. శ్రీ అరవిందులకు 1908 ప్రాంతంలో విష్ణు భాస్కర లేలే అనే యోగి పుంగవునితో పరిచయమైంది. లేలే మహాశయుడు తనకు హఠయోగం నేర్పాడు. ధ్యానమార్గాన్ని చూపాడు. 'ధ్యానం వేళ ఆలోచనలేవీ పెట్టుకోవద్దు. నీ మెదడును నువు బయటి పదార్థం వలె చూస్తూ ఉండు. మెదడులోకి ఆలోచనలు ఒకటొకటిగా వస్తుంటవి. అవి నీ అంతర్నేత్రానికి కనపడుతూ వుంటాయి. వచ్చిన ఆలోచనలను వచ్చినట్టుగా బయటకు పారద్రోలు. తదుపరి నీ మేధ నిశ్చలమవుతుంది' అన్నది ఆ గురువు ఉద్బోధ. శ్రీ అరవిందులు అక్షరాలా దీనిని అమలు జరిపారు. ధ్యానం మొదలుపెట్టిన మూడోరోజే తథాగతుడు ప్రవచించిన నిర్వాణస్థాయికి శ్రీ అరవిందులు చేరుకొన్నారు. అలీపూర్ కుట్రకేసులో విచారణ ఖైదీగా ఆయన కారాగారవాసం అనుభవించారు. అక్కడ వారికేమీ పనిలేదు. విష్ణు భాస్కర లేలే ఉపదేశించిన మార్గంలో పూర్తిస్థాయిలో సాధన చేశారు. గీతాధ్యయనమూ చేశారు. కారాగారంలో ఆయనకు 'శ్రీకృష్ణ దర్శనం' లభించింది. ఆయనకు తోటి ఖైదీలు, పోలీసులు, జైలరు, తనకు అనుకూలంగా-ప్రతికూలంగా కేసును వాదిస్తున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణునివలెనే కనపడసాగారు. తన పక్షాన తాను ఒక్క వాక్యమైనా మాట్లాడలేదు. న్యాయమూర్తి శ్రీ అరవిందుని నిరపరాధిగా విడుదల చేశారు. ఈ అనుభవంతో ఆయన జీవితలక్ష్యమే మారిపోయింది. అరవిందుని కార్యరంగం స్వాతంత్ర్య పోరాటం నుండి ఆధ్యాత్మిక రంగానికి మారింది. 'మన్ను తిన్నాడని' బాలకృష్ణునిపై అభియోగం. 'తినలే'దన్నాడు కన్నయ్య. 'నోరు తెరువు చూస్తా' అన్నది యశోద. ఆ చిన్నినోట్లో పద్నాలుగు భువనాలు ఆమెకు దర్శనమిచ్చాయి. శ్రీ అరవిందులు తన ధ్యానసాధనలో వీటినే దర్శించారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, జీవుల స్థితిగతులను అన్నిటినీ ఆయన ఆంగ్లభాషలో రచించిన 'సావిత్రి' మహాకావ్యంలో మనం చదువవచ్చు. 'మహాభారతం'లోని 'సావిత్రి-సత్యవంతుల' కథ అంతా ఆయనకు దృశ్యకావ్యంలా దర్శనమిచ్చింది. సృష్టి, స్థితి, లయలకు చెందిన సరంజామా మొత్తం వారికి ఆ కథలో గోచరించింది.ఈ భూమిపై నివసించే జీవజాలమంతటికీ ఉత్కృష్ట ప్రాణి మానవుడేనని మనందరి విశ్వాసం. శ్రీ అరవిందుల దృష్టిలో మనం అధమశ్రేణి మానవులం. ఉత్కృష్ట మానవుడింకా ఉద్భవింపవలసే వున్నది. మన దేహంలోని జీవాత్మ.. పరమాత్మ స్వరూపమే అని మనలో కొందరం భావిస్తున్నాం. ఉత్కృష్ట మానవుడు ఈ భావనను నిరంతరమూ అనుభవిస్తుంటాడు. ఈ అనుభవానికి సంబంధించిన అనుభూతికి మినహాయింపులు ఉండవు. భూలోకంలోని మానవులందరూ స్వర్లోక జీవులకువలె తాము పరమాత్మ అంశ అన్న నిరంతర స్పృహతో జీవిస్తుంటారన్నమాట. 'అతిమానస అవతరణం' ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతుందని శ్రీ అరవిందులు చెప్పి వున్నారు. దానికోసం వారు తమ తపస్సు మొత్తాన్ని ధారపోశారు. మనం చేసే ప్రతి పనినీ భగవంతుడు మన ఎదురుగా నిల్చొని చూస్తున్నాడన్న భావనతో చేస్తే చాలు, 'అతి మానస అవతరణం' సాకారమై భువి దివిగా మారిపోతుంది.

# వేదమంత్రాల శక్తికి మూలం?



మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అని ప్రశ్నించే వారు వేదమంత్రాల మహాబలానికి మూలం తెలుసుకోవాలి. వేదాల జ్ఞానసంపదనుబట్టే దాని గొప్పతనం అర్థమవుతుంది. సృష్టితోపాటు ఉద్భవించినట్టుగా భావిస్తున్న వేదవిజ్ఞాన సారాన్ని ఆనాటి మహర్షులే కనుక గ్రహించి మానవజాతికి అందించక పోయుంటే ఇవాళ భూమిపై ఈ కాస్త ధర్మమైనా నిలిచేది కాదని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. అప్పుడు మానవుల జీవితాలు తెరచాపల్లేని నావల్లా అగమ్యగోచరం, నిరర్థకమేకాక నిస్సారమయ్యేవనీ వారంటారు. వేదవాఙ్మయం ఎప్పుడు, ఎలా పుట్టిందనడానికి ఇప్పటికే కొన్ని భావనలు ప్రచారంలోకి వచ్చాయి. ఎవరికి వారు ఏదో ఒక ఆధారాన్నిబట్టి నిర్ధారిస్తున్నారు. శాస్త్రీయ మూలాధారమే అత్యంత ప్రామాణికమవుతుంది. న్యూఢిల్లీకి చెందిన రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ వెలిబుచ్చిన ఇటీవలి ప్రతిపాదన ఈ కోణంలో ఆలోచింప చేసేదిగా ఉంది. ప్రపంచంలోనే అతిప్రాచీనమైన ఆధ్యాత్మిక తత్వంగా అద్వైత సిద్ధాంతాన్ని పేర్కొంటూనే, వేదమంత్రాలు సృష్టి ఆరంభంలో విశ్వశక్తి ప్రేరణతోనే అత్యంత ప్రాకృతికంగా ఆవిర్భవించినట్లు ఆయన తెలిపారు. వేదాలు అపౌరుషేయాలని (ఎవరూ రాయనివి) భారతీయ తత్వవేత్తలు ఏనాడో తేల్చారు. మన పౌరాణికాల ప్రకారం ప్రళయాలు-ప్రణవాలు (సృష్టి ఆరంభం) ఒక మహాకాలచక్రంలో భాగం. గత ప్రళయం తర్వాత కృతయుగంతో మొదలై త్రేతా, ద్వాపర, కలి యుగాల పిమ్మట మళ్లీ ప్రళయం సంభవిస్తుంది. ఈ కృతయుగ కాలం మొదట్లోనే శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి, వేదాలను ఎత్తుకెళ్లిన సోమకాసురుడు అనే రాక్షసుని వధించి వాటిని రక్షించాడు. కాబట్టి, అవి తొలియుగం నాటికే వున్నట్టుగా భావించాలి. హైందవ విశ్వాసం మేరకు కృత(సత్య) యుగంతో సృష్టి ప్రారంభమై ఇప్పటికీ అనేక లక్షల సంవత్సరాలు అయింది. వేదాల సృష్టికర్త బ్రహ్మదేవుడే అన్న పౌరాణిక కథా వాడుకలో ఉంది. వేదనాగరికత క్రీ.పూ.1200 సంవత్సరం నాటిదని కొందరు, కాదు క్రీ.పూ.4000 సంవత్సరాల కిందటిదని మరి కొందరు భావిస్తున్నారు. వేదకాలం విషయంలో భిన్నాభిప్రాయాలున్నప్పటికీ అత్యధిక హైందవులు ఇవి అనాదిగా ఉన్నవేనని విశ్వసిస్తున్నారు. ప్రత్యేకించి ఎవరూ రాసినవి కాకపోయినా, లభ్యమవుతున్న సాహిత్య, చారిత్రకాది ఆధారాల మేరకు సంస్కృత భాషలోనే వేదవాఙ్మయమంతా గ్రంథస్తం అయిందన్నది స్పష్టం. అసలు, ఈ దేవభాష (సంస్కృతం)లోకి వేదాలు ఎలా రూపాంతరం చెందాయి? ఎవరూ రాయకపోతే వీటికి అక్షరరూపు ఎలా సిద్ధించింది? అన్న ప్రశ్నలకు రిటైర్డ్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ విపులమైన అభిప్రాయాన్నే వ్యక్తంచేశారు. కిందటేడాది (2018) అక్టోబర్ 1-7 మధ్య వెలువడిన యూనివర్సిటీ ఆయన పరిశోధనాత్మక వ్యాసం (సైన్స్, స్పిరిచువాలిటీ అండ్ గాడ్: యాన్ అటెంప్టెడ్ సింథసెస్) ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించింది. న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ (ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్)కు చెందిన డివిజన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఫిజిక్స్‌కు అధిపతిగా, డీన్‌గా పనిచేసి ఆయన రిటైరయ్యారు. వేదాలు అనాదిగా ఉన్నవన్న సనాతన వాదుల అభిప్రాయాన్ని ఏకీభవించే రీతిలోనే ఆయన అభిప్రాయం ఉండడం గమనార్హం.

# రాశిఫలాలు



**మేషం**

సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. రుణబాధలు తొలగిపోతాయి. ధైరసాహసాలతో ముందుకు వెళ్తారు. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. నూతన కార్యాలకు ఆటంకాలున్నా సత్ఫలితాలు పొందుతారు. స్థానచలన సూచనలు ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది.

**వృషభం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది. స్వల్ప అనారోగ్యబాధలు ఉంటాయి. వృధాప్రయాణాలు చేస్తారు. ప్రతివిషయంలో వ్యయ, ప్రయాసలు తప్పవు.

**మిథునం**

పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. శుభవార్తలు వింటారు. శుభకార్యప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఒక ముఖ్యమైన కార్యక్రమం పూర్తవుతుంది. స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి.

**కర్కాటకం**

ప్రతి విషయంలో అభివృద్ధి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు.

**సింహం**

తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యల్లో జాగ్రత్తగా ఉండటం మంచిది. మోసపోయే అవకాశాలు ఉంటాయి. ఆర్థికపరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది. నూతనకార్యాలు ప్రారంభించకూడదు. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.

**కన్య**

తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. అకాల భోజనం వల్ల ఆరోగ్యం చెడిపోతుంది. చిన్న విషయాల్లో మానసిక ఆందోళన చెందుతారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. ఆవేశంవల్ల కొన్ని పనులు చెడిపోతాయి. ఊహించనికార్యాల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఆత్మీయులను కలవడంలో విఫలమవుతారు.

**తుల**

ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. బంధు మిత్రులతో విరోధం ఏర్పడే అవకాశాలుంటాయి. స్త్రీల మూలకంగా శతృబాధలను అనుభవిస్తారు. ఏదో ఒక విషయం మనస్తాపానికి గురిచేస్తుంది. పగ సాధించే ప్రయత్నాన్ని వదిలివేయడం మంచిది.

**వృశ్చికం**

గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది.

**ధనుస్సు**

ఇంతవరకు అనుభవించిన కష్టాలన్నీ క్రమేణ తొలగిపోతాయి. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి సరదాగా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. గొప్ప వ్యక్తిని కలుస్తారు. వృత్తి, ఉద్యోగరంగాల్లో కోరుకున్న అభివృద్ధి ఉంటుంది. ముఖ్యమైన కార్యాలు పూర్తవుతాయి.

**మకరం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి. నూతనకార్యాలు ఆలస్యంగా ప్రారంభిస్తారు. అల్పభోజనం వల్ల అనారోగ్యాన్ని పొందుతారు.

**కుంభం**

బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసిక ఆందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేకపోతారు. నూతన వ్యక్తుల జోలికి వెళ్లకూడదు. మనోల్లాసాన్ని పొందుతారు.

**మీనం**

అనవసరమైన భయాందోళనలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయడం మంచిది. వృత్తి ఉద్యోగరంగాల్లో స్థానచలన సూచనలు ఉన్నాయి. ఆర్థిక పరిస్థితిలో మార్పులు ఉంటాయి. రుణప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. అంతటా అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇతరులకు ఉపకారం చేయడానికి వెనుకాడరు.

## మరోసారి సంక్షోభం అంచుల్లో బంగ్లాదేశ్.. రాజీనామా చేసే యోచనలో మహ్మద్ యూనస్?




పెనంమీదినుంచి పొయ్యిలో పడ్డట్లే ఉంది బంగ్లాదేశ్ పరిస్థితి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ రాజీనామాకు సిద్ధపడుతున్నట్లు వార్తలొస్తున్నాయి. రాజకీయ పార్టీల మధ్య సఖ్యత కుదరకపోవడంతో యూనస్ తన పదవికి రాజీనామా ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితిలో దేశంలోని రాజకీయ పార్టీలతో పనిచేయడం తనకు సౌకర్యంగా లేదని ముహమ్మద్ యూనస్ భావిస్తున్నట్లు సమాచారం.%పెనంమీదినుంచి పొయ్యిలో పడ్డట్లే ఉంది బంగ్లాదేశ్ పరిస్థితి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ రాజీనామాకు సిద్ధపడుతున్నట్లు వార్తలొస్తున్నాయి. రాజకీయ పార్టీల మధ్య సఖ్యత కుదరకపోవడంతో యూనస్ తన పదవికి రాజీనామా ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.భారత్ పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్ త్వరలో ప్రభుత్వం నుంచి వైదొలుగుతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. చైనా ఒడిలో కూర్చొని భారతదేశానికి ఉద్రిక్తత సృష్టిస్తున్న యూనస్ ఇప్పుడు సొంత దేశంలోనే చిక్కుకున్నట్లు కనిపిస్తోంది. అందుకే 'మీరు విత్తినట్లే, ఫలితం కూడా అలాగే ఉంటుంది' అని అంటారు. భారతదేశాన్ని సవాలు చేసిన యూనస్‌ను ఇప్పుడు సొంత దేశ రాజకీయ పార్టీలు, సైన్యం సవాలు చేస్తున్నాయి.యూనస్ రాజీనామా చేయాలని ఆలోచిస్తున్నట్లు బంగ్లాదేశ్‌లోని విద్యార్థి ఉద్యమం నుండి ఉద్భవించిన నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సిపి) అధిపతి నహిద్ ఇస్లాం అన్నారు. రాజకీయ పార్టీలు పరస్పర ఏకాభిప్రాయానికి వచ్చే వరకు తాను పని చేయలేనని చెప్పినట్లు ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో దేశంలోని రాజకీయ పార్టీలతో పనిచేయడం తనకు సౌకర్యంగా లేదని ముహమ్మద్ యూనస్ అంటున్నారని, ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆ పదవికి రాజీనామా చేయాలని యోచిస్తున్నట్లు నహిద్ ఇస్లాం తెలిపారు.బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం తర్వాత యూనస్ ప్రభుత్వం అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయని చెబుతున్నారు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో చేతులు కలిపారు యూనస్, ఆర్మీచీఫ్. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య గ్యాప్ పెరిగింది.గతేడాది ఆగస్టు నెలలో బంగ్లాదేశ్‌లో విద్యార్థుల నిరసనలతో తీవ్ర హింస చెలరేగింది. రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనకు పిలుపునిచ్చారు. ఈ ఆందోళనకు ప్రజలు మద్దతు తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా తీవ్ర హింస చెలరేగింది. ఘర్షణల్లో దాదాపు వంద మంది పౌరులతోపాటు కొందరు పోలీసులు కూడా మరణించారు. దీంతో ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అనంతరం సైనిక రక్షణతో ఆమె భారత్‌కు చేరుకున్నారు.సంస్కరణలు చేపట్టి, త్వరితగతిన ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీతో తాత్కాలిక ప్రభుత్వానికి యూనస్ నాయకత్వం వహించారు. అయితే ఎన్నికల నిర్వహణలో జాప్యంతో పాటు, జైళ్లలో ఉన్న ఇస్లామిస్ట్ నాయకులు, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుదారులను విడుదల చేయడాన్ని ఆర్మీ చీఫ్ వ్యతిరేకిస్తున్నారు. మయన్మార్ సరిహద్దుల్లో రఖైన్ కారిడార్ ప్రతిపాదనని ఆర్మీ వ్యతిరేకించటంతో యూనస్ సర్కారు వెనక్కి తగ్గింది.బంగ్లాదేశ్‌లో ఎన్నికలు నిర్వహించకుండా మరింత కాలం అధికారంలో కొనసాగేందుకు యూనస్‌కు అమెరికాకు వత్తాసు పలుకుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో తక్షణం ఎన్నికల నిర్వహణకు తాత్కాలిక ప్రభుత్వంపై సైన్యం ఒత్తిడి తెస్తోంది. ఈ పరిణామాలతో పదవినుంచి తప్పుకోవాలనే ఆలోచనతో ఉన్నారు యూనస్. అదే జరిగితే బంగ్లాదేశ్ సైన్యం చేతుల్లోకి వెళ్లే అవకాశాలున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఎంటరైతే ఖతమే.. మంచుకొండల్లో నక్కిన ఉగ్రమూకలు..! నేపాల్ సరిహద్దుల్లో టెన్షన్.. టెన్షన్..




మొన్నటిదాకా పాకిస్తాన్ బోర్డర్స్‌లో ఉద్రిక్తత. ఇప్పుడు నేపాల్ సరిహద్దుల్లో టెన్షన్. బోర్డర్స్‌లో భద్రతా దళాల అటెన్షన్. చెకింగ్ లేకుండా ఇండియాలోకి నో ఎంట్రీ అంటున్నాయి బలగాలు. ఇంతకీ నేపాల్ సరిహద్దుల్లో ఏం జరుగుతోంది?.. బలగాలకు ఎలాంటి ఆదేశాలు అందాయి.. ఈ కథనంలో తెలుసుకోండి..ఆపరేషన్ సింధూర్ కంటిన్యూస్.. ఉగ్రవాదాన్ని ఖతం చేసే పనిలో ఇండియా బిజీగానే ఉంది. ఈ బ్యాక్‌గ్రౌండ్‌లో యాదృచ్ఛికంగా జరిగిందో.. లేక ఎవరైనా వ్యూహాత్మకంగా అడుగులు వేశారో కానీ.. పహల్గామ్ ఉగ్ర దాడి పాపానికి ఒడిగట్టిన లష్కరే తోయిబాకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. లష్కరే తోయిబా కీలక ఉగ్రవాది అబూ సైఫుల్లా ఖలీద్ పాకిస్తాన్‌లో హతమయ్యాడు. అక్కడి సింధ్ ప్రావిన్స్‌లో సైఫుల్లా ఖలీద్‌ను కాల్చిచంపారు గుర్తు తెలియని వ్యక్తులు. భారత్‌లోని నాగ్‌పూర్, రాంపూర్, బెంగళూరు దాడుల్లో ఖలీద్ హస్తం ఉంది. ఫేక్ ఐడీతో నేపాల్‌లో తలదాచుకున్న సైఫుల్లా ఖలీద్.. ఇటీవలే సింధ్ ప్రావిన్స్‌కు మకాం మార్చాడు. పహల్గామ్‌లో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడేందుకు సైఫుల్లా సహకరించినట్టు గుర్తించారు పోలీసులు. ఆపరేషన్ సింధూర్ తర్వాత.. సైఫుల్లా ఖలీద్‌కు భద్రత కల్పించింది పాకిస్తాన్ ప్రభుత్వం. అయితే ఖలీద్ ఖతమయ్యాక, భారత్‌పై అతగాడు పన్నిన అతి పెద్ద కుట్ర విషయం వెలుగులోకి వచ్చింది.నేపాల్‌కు చెందిన నగ్మా బానుని పెళ్లి చేసుకున్న సైఫుల్లా ఖలీద్.. ఆ దేశంలో వినోద్ కుమార్ అనే మారుపేరుతో కార్యకలాపాలు నిర్వహించేవాడు. ఇతగాడు కశ్మీర్‌లో ఉగ్రవాదం వ్యాప్తి కోసం చురుగ్గా పనిచేశాడు. నేపాల్‌లో కూడా ఓ టెర్రర్ గ్యాంగ్‌ను తయారు చేశాడు. నేపాల్‌లోని సిర్హా , సప్తరి, ధనుషా జిల్లాల్లో ఇస్లామియా జమాత్ పేరుతో శిబిరాలు నిర్వహించి, ఉగ్ర మూకలకు శిక్షణ ఇచ్చేవాడు సైఫుల్లా. ఆ టెర్రర్ మాడ్యూల్‌లో 37మంది ఉగ్రవాదులు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. వాళ్లలో 10 మంది పాకిస్తానీలు, 27 మంది బంగ్లాదేశీలు ఉన్నారని సమాచారం. వాళ్లంతా ఇప్పుడు..నేపాల్ సరిహద్దుల గుండా భారత్‌లోకి చొరబడేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారని నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. నేపాల్ సరిహద్దుల్లో పెద్దఎత్తున మోహరించి సోదాలు జరుపుతున్నారు. ఆ దేశం నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నేపాల్-బిహార్ సరిహద్దులోని రక్సౌల్ సమీపంలోని వీర్‌గంజ్‌లో, ఖలిస్తానీ ఉగ్రవాది కశ్మీరీ సింగ్‌ను భద్రతా ఏజెన్సీలు అరెస్ట్ చేశాయి.ఈ నేపథ్యంలో భారత్, నేపాల్ సరిహద్దులో 20 కిలోమీటర్ల పరిధిలో సరిహద్దు దళాలు ముమ్మర తనిఖీలు ప్రారంభించాయి. ఇటీవల జరిగిన తనిఖీల్లో 20 మంది విదేశీ అనుమానితులు పట్టుబడగా, వీరిలో కొందరిని కెనడా, చైనా పౌరులుగా గుర్తించారు. నేపాల్ నుంచి పాక్, బంగ్లా-రోహింగ్యాలు, ఖలిస్తానీల ఉగ్ర మూకలు భారత్‌లో చొరబడకుండా భద్రతా దళాలు చర్యలు తీసుకుంటున్నాయి.

# ఒక్క ఆర్డర్‌తో.. 788 మంది భారతీయ విద్యార్థుల భవిష్యత్‌పై నీళ్లు చల్లిన డొనాల్డ్ ట్రంప్!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది.%అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (%ణనూ%) కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. “హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది” అని నోయెమ్ లేఖలో రాశారు.హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హెూదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు.హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హెూంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (%ణనూ%) కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు.ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం ఎందుకు?

డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుంటుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదులపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవిద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.


# సైఫుల్లా సంతాప సభలో మరోసారి విషం చిమ్మిన పాక్.. భారత్‌పై ఉగ్రవాదులను రెచ్చగొట్టిన ఆర్మీ..!



భారతదేశంలో అనేక ఉగ్రవాద దాడులకు కుట్ర పన్నిన లష్కరే తోయిబా కమాండర్ రజౌల్లా నిజామాని అలియాస్ సైఫుల్లాను ఆదివారం (మే 18) గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. అతని మరణం తరువాత, పాకిస్తాన్ సైన్యం, ఉగ్రవాదుల మధ్య సంబంధం మరోసారి తెరపైకి వచ్చింది. సైఫుల్లా మరణం పట్ల హాఫీజ్ సయీద్ కుమారుడు తన్వా సయీద్ పార్టీ పాకిస్తాన్ మర్కజ్ ముస్లిం లీగ్ (%ౠవీమీ%) సంతాప సభను నిర్వహించింది.
సైఫుల్లా సంతాప సభలో మరోసారి విషం చిమ్మిన పాక్.. భారత్‌పై ఉగ్రవాదులను రెచ్చగొట్టిన ఆర్మీ..!%భారతదేశంలో అనేక ఉగ్రవాద దాడులకు కుట్ర పన్నిన లష్కరే తోయిబా కమాండర్ రజౌల్లా నిజామాని అలియాస్ సైఫుల్లాను ఆదివారం (మే 18) గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. అతని మరణం తరువాత, పాకిస్తాన్ సైన్యం, ఉగ్రవాదుల మధ్య సంబంధం మరోసారి తెరపైకి వచ్చింది. సైఫుల్లా మరణం పట్ల హాఫీజ్ సయీద్ కుమారుడు తన్వా సయీద్ పార్టీ పాకిస్తాన్ మర్కజ్ ముస్లిం లీగ్ (%ౠవీమీ%) సంతాప సభను నిర్వహించింది.పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లోని మట్లీ ప్రాంతంలో సైఫుల్లాపై కాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలో %ౠవీమీ% సంతాప సభ నిర్వహించింది. ఉగ్రవాది సైఫుల్లా మరణాన్ని అమరవీరుడిగా అభివర్ణించి, భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హాఫీజ్ సయీద్ కొడుకు పార్టీలోని చాలా మంది వ్యక్తులతోపాటు లష్కరే తోయిబా, జమాత్-ఉద్-దవా వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న నేతలు పాల్గొన్నారు. ఇది పాకిస్తాన్ రాజకీయ పార్టీలు సైన్యంతో కలిసి ఉగ్రవాదానికి ఆశ్రయం ఇస్తున్నాయని మరోసారి రుజువు చేస్తుంది.భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియల ప్రార్థనలకు హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ నాయకత్వం వహించారు. అతను పాకిస్తాన్ మర్కజ్ ముస్లిం లీగ్ నాయకుడు కూడా. పాకిస్తాన్ అతన్ని ఒక సాధారణ కుటుంబ వ్యక్తిగా అభివర్ణించింది. పాకిస్తాన్ సైన్యంలోని చాలా మంది ఉన్నతాధికారులు రవూఫ్ వెనుక నిలబడ్డారు. ఉగ్రవాదులకు అమరవీరుల హెూదా ఇచ్చింది. హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ సోదరుడు. అమెరికా కూడా అతన్ని ఉగ్రవాదిగా ప్రకటించింది.పాకిస్తాన్ కొత్త ఉగ్రవాదులను తయారు చేసే కర్మాగారంగా మారింది. మసూద్ అజార్, హాఫీజ్ సయీద్, జకీవుర్ రెహమాన్ లఖ్వీ వంటి ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన పాకిస్తాన్, ఇప్పుడు ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడానికి కొత్త వ్యక్తులను సిద్ధం చేస్తోంది.

ఇదిలావుంటే, లష్కరే ఉగ్రవాది అబూ సైఫుల్లా నేపాల్ ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడు. అతను పాకిస్తాన్‌లో ఉంటూ లష్కరే కోసం ఉగ్రవాదులను నియమించుకునేవాడు. ఆపరేషన్ సిందూర్ తర్వాత , పాకిస్తాన్ సైన్యం, ఐఎస్ఐ ఉగ్రవాదుల భద్రతను పెంచాయి. భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్‌లోకి ప్రవేశించి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినప్పుడు, లష్కరే సైఫుల్లాను అజ్ఞాతంలో ఉండమని కోరింది.

# భూమి వైపు దూసుకువస్తోన్న భారీ సౌర తుఫాను.. ప్రపంచం అంధకారంలో మునిగిపోతుందా?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్-పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో అణు యుద్ధాన్ని నివారించి ఉండవచ్చు. కానీ అదే సమయంలో సూర్యుని లోపల అత్యంత వినాశకరమైన అణు విస్ఫోటనం దాగి ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. దాని నుండి వెలువడే జ్వాలలు తుఫాను రూపాన్ని సంతరించుకుని భూమి వైపు వేగంగా కదులుతున్నాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్-పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో అణు యుద్ధాన్ని నివారించి ఉండవచ్చు. కానీ అదే సమయంలో సూర్యుని లోపల అత్యంత వినాశకరమైన అణు విస్ఫోటనం దాగి ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. దాని నుండి వెలువడే జ్వాలలు తుఫాను రూపాన్ని సంతరించుకుని భూమి వైపు వేగంగా కదులుతున్నాయి. ఈ సౌర తుఫాను భూమికి దగ్గరగా ఎప్పుడు వస్తుందో శాస్త్రవేత్తలు ఊహించలేకపోతున్నారు. ఈ తుఫాను ఎంత ప్రమాదకరమో, అది భూమికి ఎంత నష్టాన్ని కలిగిస్తుందో అంచనా వేయలేకపోతున్నారు.
దాదాపు 14,300 సంవత్సరాల క్రితం, భూమిపై ఇప్పటివరకు ఎదుర్కొన్న అత్యంత శక్తివంతమైన సౌర తుఫాను సంభవించింది. ఫిన్లాండ్‌లోని ఔలు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు శిలాజ చెట్ల వలయాలలో రేడియోకార్బన్ మొత్తాన్ని అధ్యయనం చేయడం ద్వారా ఈ ఆవిష్కరణ చేశారు. ఈ తుఫాను నేటి సాంకేతికతపై ఆధారపడిన ప్రపంచానికి పెద్ద ముప్పును కలిగిస్తుంది.అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఈ సౌర తుఫానును %శ%2.7-తరగతి విభాగంలో ఉంచింది. దీని అర్థం ఇప్పటివరకు వచ్చిన అత్యంత ప్రమాదకరమైన సౌర తుఫాను. మనం మానవులం సముద్రంలో తుఫానుల నుండి తప్పించుకునే మార్గాలను కనుగొన్నాము. ప్రపంచంలో ఎక్కడైనా సముద్రం నుండి భూమి వైపు తుఫాను వస్తే, ప్రజలను, ఆస్తులను తుఫాను నుండి రక్షించగలుగుతాము. కానీ సౌర తుఫాను వస్తే పరిస్థితి ఏంటి?ఈ సౌర తుఫాను భూమికి దగ్గరగా వస్తుంది. దీని వలన అనేక దేశాలలో పవర్ గ్రిడ్లు విఫలమవుతాయని గత అనుభవం చూపిస్తుంది. విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుంది. ఉపగ్రహాలు దెబ్బతింటాయి. %ఱూ% నెట్‌వర్క్ పనిచేయదు. వాతావరణ సమాచారం అందుబాటులో ఉండదు. రేడియో ఫ్రీక్వెన్సీ కూడా ప్రభావితమవుతుంది. కానీ ఇది మాత్రమే జరుగుతుందని ఖచ్చితంగా చెప్పలేమంటున్నారు ఖగోళ శాస్త్రవేత్తలు.నిజానికి, సూర్యుడి నుండి వెలువడే వేగవంతమైన శక్తి, చార్జ్ కణాలు (ప్రోటాన్లు) భూమి వాతావరణంతో ఢీకొన్నప్పుడు, దానిని సౌర తుఫాను అంటారు. ఈ కణాలు భూమి అయస్కాంత క్షేత్రాన్ని అంతరాయం కలిగిస్తాయి. రేడియోకార్బన్ (కార్బన్-14) అనే రేడియోధార్మిక మూలకం మొత్తాన్ని పెంచుతాయి. ఈ రేడియోకార్బన్ సహాయంతో, శాస్త్రవేత్తల పాత వస్తువుల వయస్సును కనుగొంటారు.పురాతన చెట్ల వలయాలలో రేడియోకార్బన్‌లో అసాధారణ పెరుగుదలను శాస్త్రవేత్తలు గమనించారు. ఇది 12,350 %దీజ% (జనవరి నుండి ఏప్రిల్ వరకు) ప్రాంతంలో సంభవించిన సౌర తుఫాను కారణంగా జరిగిందని పరిశోధన సూచించింది. ఈ తుఫాను చాలా శక్తివంతమైనది. ఇది 2003 లో వచ్చిన హాలోవీన్ సౌర తుఫాను కంటే 500 రెట్లు ఎక్కువ శక్తిని భూమికి పంపింది.
శాస్త్రవేత్తలు మొదట ఐదు ప్రధాన సౌర తుఫానులను అధ్యయనం చేశారు. ఇవి క్రీ.శ 994, క్రీ.శ 775, క్రీ.శ 663, క్రీ.పూ. 5259, క్రీ.పూ. 7176 లలో సంభవించాయి. వీటిలో అత్యంత శక్తివంతమైన తుఫాను 775 %ూణ%లో సంభవించింది. దీని గురించి చైనీస్ %-% ఆంగ్లో-సాక్సన్ పత్రాలలో ప్రస్తావించారు. 12,350 %దీజ% నాటి తుఫాను మరింత శక్తివంతమైనది. 18% ఎక్కువ.
మన ప్రపంచం కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఉపగ్రహాలు మరియు పవర్ గ్రిడ్‌లపై ఆధారపడి ఉంది. ఇంత పెద్ద సౌర తుఫాను భారీ నష్టాన్ని కలిగిస్తుంది. 1859 నాటి కారింగ్టన్ హరికేన్ టెలిగ్రాఫ్ వైర్లను తగలబెట్టింది. 2003లో వచ్చిన హాలోవీన్ తుఫాను ఉపగ్రహ కక్ష్యకు అంతరాయం కలిగించింది. దీని తరువాత, 2024 నాటి గానన్ తుఫాను కూడా ఉపగ్రహాలను కుదిపేసింది. క్రీస్తుపూర్వం 12,350 లో వచ్చిన తుఫాను లాంటిది సంభవిస్తే, ఉపగ్రహాలు, విద్యుత్, ఇంటర్నెట్ పూర్తిగా ఆగిపోతాయి. అయితే, నేడు శాస్త్రవేత్తలు అలాంటి తుఫానులను అధ్యయనం చేస్తున్నారు. తద్వారా భవిష్యత్తులో ఉపగ్రహాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, విద్యుత్ గ్రిడ్‌లు దెబ్బతినకుండా, మన సాంకేతికతను సురక్షితంగా ఉంచుకోవచ్చు.

## ఎడిటోరియల్

# చర్చలతో పోయేదానికి తుపాకులా?

జబ్బుకు చికిత్స చేయడం కన్న అసలు జబ్బులే రాకుండా నిరోధించగలగడం, అందుకోసం కృషి చేయడం మంచిది. ఇది వాడి వాడి అరిగిపోయిన సామెత. అయితే ఇంతకన్న మంచి వాక్యం కనిపించలేదు. ఈ సామెత కేవలం ఆరోగ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. సమాజ రుగ్మతలకు కూడా ఇది వర్తిస్తుంది. అదే విధంగా సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల ధన, ప్రాణ నష్టం జరుగుతున్నది. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం ప్రభుత్వాలకు పరిపాటైపోయింది. దీనికి ఏ ప్రభుత్వాలు మినహాయింపు కాదు. ఇప్పటి వరకు పాలించిన, పాలిస్తున్న అన్ని రాజకీయ పార్టీలది ఒకే దారి. ఇందులో డిగ్రీలలో తేడాలుండవచ్చు. కాని ఆలోచనల్లో, ఆచరణలో పెద్ద తేడా లేదు. గత రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 20 మంది నక్సలైట్లు మరణించారు.

సైన్యం నుంచి ఒక జవాన్ చనిపోయారు. అయితే దీనిని ప్రధాన మంత్రి స్వయంగా నక్సలైట్ల మీద సాధించిన గొప్ప విజయంగా ప్రకటించారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు కూడా ఈ కాల్పుల్లో చనిపోవడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటన మావోయిస్టులకు పెద్ద దెబ్బగా, ప్రభుత్వానికి గొప్ప విజయంగా పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవల అంటే గత నెల ఏప్రిల్ 10వ తేదీన కేంద్ర హోం శాఖ ఒక సుదీర్ఘమైన ప్రకటన విడుదల చేసింది. అందులో ఇటీవల తగ్గిన నక్సలైట్ల హింస గురించి పేర్కొంటూనే వచ్చే సంవత్సరం మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం సాంప్రదాయానికి విరుద్ధంగా సొంత ప్రజలపైన సరిహద్దులను కాపలా కాసే సైన్యాన్ని దింపింది. అన్ని రకాల సైనిక చర్యలను జరపడానికి నిశ్చయించింది. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టింది. ఇటీవల జరిగిన సైన్యం దాడితో చాలా మంది నక్సలైట్లు మరణించారు. ఈ దాడుల్లో సైన్యం వైపు నుంచి తక్కువ నష్టం జరిగింది. అంటే సైన్యం చాలా పెద్ద ఎత్తున ఇప్పటికే టార్గెట్స్‌ను గుర్తించి దాడులు చేస్తున్నట్టు అర్థమవుతోంది. అందువల్లనే ప్రభుత్వం ఒక డెడ్‌లైన్ పెట్టుకుని పని చేస్తున్నది. అయితే ఈ మొత్తం ప్రయాణంలో అంటే మావోయిస్టు పార్టీ గత 40 ఏళ్ల సాయుధ ప్రస్థానంలో ఎటువంటి విధానాలను అవలంబించింది, ఏ విధమైన ఆచరణ ఇటువంటి ఫలితాలకు దారి తీసిందనే విషయంపైన ఇప్పటికే ఎంతో చర్చ జరిగింది. ఇప్పుడు మావోయిస్టు పార్టీపైన ప్రభుత్వం పైచేయి సాధించిందనేది రూఢి అవుతున్నది. అయితే ఇక్కడే ప్రభుత్వం తగిన విధంగా ఆలోచించాల్సి ఉంది. గత పదేళ్లలో నక్సలైట్ల దాడులు తగ్గినట్టు, నక్సలైట్లు వందల సంఖ్యలో చనిపోయినట్టు, వేల సంఖ్యలో లొంగిపోయినట్టు లెక్కలు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సమయంలో ప్రభుత్వం కొంత ప్రజాస్వామ్య పద్ధతిలో ఆలోచించి, మరింత హింస పెరగకుండా నక్సలైట్లతో చర్చలు జరిపి ప్రభుత్వ బాధ్యతను నెరవేరిస్తే బాగుంటుందని ప్రజాస్వామికవాదులు ఆశించడంలో తప్పులేదు. మెక్సికోలోని చియాపాస్ రాష్ట్రంలో ఆదిమ తెగలు జరుపుతున్న సాయుధ తిరుగుబాటు విషయంలో అక్కడి ప్రభుత్వం స్పందించి, చర్చలు జరిపింది. శాంతిని నెలకొల్పింది. అక్కడి ఉద్యమకారులను ప్రజాస్వామ్య విధానంలోకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నది మెక్సికో మనందరికి తెలుసు. అగ్రరాజ్యమైన అమెరికాకు ఆనుకొని ఉంటుంది. అమెరికా అనుకున్న, మెక్సికో ప్రభుత్వం నిర్ణయించుకున్న చియాపాస్‌లో జపాటిస్టా సాయుధ మిలిటెంట్లను ఒక్క గంటలో తుడిచిపెట్టగలదు. కాని మెక్సికో ప్రభుత్వం అనుసరించిన ప్రజాస్వామ్య అనుకూల వైఖరి వల్ల అక్కడి హింస ఆగిపోయింది. అదే విధం గా అయిదు దేశాలు టర్కీ, ఈజిప్టు, సిరియా, ఇరాన్, ఇరాక్ దేశాలను కలిపిన ప్రాంతంలో చాలా ఏళ్లుగా కుర్దిస్తాన్ కోసం సాయుధ పోరును సాగిస్తున్న సంస్థ తమ సాయుధ పోరును విరమించుకున్నట్టు ఇటీవల మనం వార్తలు చదివాం. ఈ రెండు సంఘటనలు అక్కడి ప్రజల, తిరుగుబాటు సంస్థల ప్రజాస్వామ్య వైఖరిని సూచిస్తున్నాయి. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్నాం. దానికి అనుగుణంగా కొంతలో కొంతైనా తమ ఆలోచనలను మార్చుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తే మంచిది. రాబోయే పరిణామాలు ఎలా ఉన్న నక్సలైట్ ఉద్యమం లేవనెత్తిన కొన్ని విషయాల గురించి ఆలోచించాల్సి ఉంటుంది. ముఖ్యంగా 1960 దశకం చివరలో ప్రారంభమైన నక్సలైట్ ఉద్యమం కేవలం వ్యక్తుల, సంస్థల ఆలోచనల నుంచి పుట్టింది కాదు. అప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుల వివక్ష, దోపిడీ, దౌర్జన్యాలు, అదే విధంగా అడవీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, వడ్డీ వ్యాపారస్తులు, భూస్వాముల దోపిడీ కారణాలు. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో దళితులు, ఇతర వెనుకబడిన కులాలు, అదే విధంగా ఆదివాసులు తాము ఎదుర్కొంటున్న దోపిడీ, దౌర్జన్యాలను ఎదిరించడానికి సిద్ధమయ్యారు. దానికి నక్సలైట్ పార్టీలు తోడ్పాటును ఇచ్చాయి. అంతేకాని నక్సలైట్లు ప్రేరేపిస్తే ఉద్యమాలు రాలేదు. ఇది సత్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో నక్సలైట్ ఉద్యమం ఆనాటి పరిస్థితుల వల్ల ప్రత్యేకించి పోలీసు నిర్బంధం, ఆ ప్రాంతాల్లో వచ్చిన సామాజిక మార్పులు, నక్సలైట్ పార్టీలు అనుసరించిన విధానాల వల్ల నక్సలైట్ ఉద్యమం తగ్గుముఖం పట్టింది. అయితే ప్రస్తుతం చర్చించుకుంటున్న చత్తీస్‌గఢ్ ప్రాంతంలో మొదట అంటే 1960 80 మధ్యలో నక్సలైట్ ఉద్యమం లేదు. 1990 తర్వాతనే అక్కడ నక్సలైట్లు ప్రవేశించారు. ఇక్కడ నేను ఒక స్వీయానుభవం చెప్పాలి. 1991 92 ప్రాంతంలో నేను ఇంకో ఇద్దరు జర్నలిస్టు మిత్రులం కలిసి చత్తీస్‌గఢ్‌లోని కుంట ప్రాంతానికి ఆదివాసుల సమస్యలపైన రిపోర్టు రాయడానికి వెళ్లాను. మమ్మల్ని చూసి అక్కడి పశువులు తనుగులు తెంపుకొని పారిపోయాయి. అక్కడి మనుషులు గుడిసెల్లో నుంచి బయటకు రాలేదు. ఎందుకంటే వాళ్లకు బయటి వ్యక్తులతో పరిచయాలు లేవు. రెండోది అప్పుడు అక్కడి ఆదివాసీ మహిళలకు శరీరం నిండా బట్టలు వేసుకునే అవకాశం లేదు. మేము కూడా వాళ్లను బయటకు రమ్మని అడగలేదు. కొంత మంది మగవాళ్లతోనే మాట్లాడాం. ఇది ఎందుకు చెప్పుతున్నానంటే ఆదివాసులలోకి నక్సలైట్లు వెళ్లి వాళ్లను సమీకరించడానికి అనుకున్న పరిస్థితులే కారణం. అప్పటి వరకు ఆ ప్రాంతానికి ప్రభుత్వమే వెళ్లలేదు. విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు లేవు. బయటి మనుషులు ఎట్లా ఉంటారో వాళ్లకు తెలియదు. అటువంటి ప్రాంతానికి నక్సలైట్లు వెళ్లి అక్కడి ప్రజలను సమీకరించి వాళ్లను చైతన్యం చేశారని గత అనుభవం చెబుతున్నది. ఒకవేళ అక్కడికి ప్రభుత్వం వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకొని పరిష్కరించగలిగి ఉంటే, ఈ రోజు సాయుధ నక్సలైట్లను నిర్మూలించే అవసరం ఉండేది కాదు. గత కొన్నేళ్ల వందల మంది అసువులు బాసే దుర్గతి పట్టి ఉండేది. అటు నక్సలైట్లు, ఇటు పోలీసులు, సామాన్య పౌరులు మరణించే దారుణాన్ని మనం చూసి ఉండేవాళ్లం కాదు. ప్రస్తుతం వందల, వేల కోట్లతో రోడ్లు, ఇతర పనులు చేయడం, ఎన్నో మౌలిక వసతులు కల్పించడానికి చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నది. అయితే ముఖ్యంగా భారత దేశంలోని ఆదివాసులు గత వందల ఏళ్లుగా రాజులు, ప్రభుత్వాలతో ఎన్నో దారుణాలను ఎదుర్కొంటూనే ఉన్నారు. రాజులు కావచ్చు, బ్రిటిష్ వాళ్లు కావచ్చు. ప్రస్తుతం మన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావచ్చు. ఇప్పటికీ వాళ్ల స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని గుర్తించలేదు. వాళ్ల భూముల మీద, వాళ్ల అడవీ సంపద మీద కన్నేసినప్పుడల్లా ఇటువంటి దాడులు జరుగుతూనే ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల్లో నిజానికి శాంతి కావాలంటే వాళ్లు మొదటి నుంచి నినదిస్తున్న జల్, జంగిల్, జమీన్ మీద తమకు మాత్రమే హక్కులు ఉండాలనే వారి ప్రజాస్వామ్య కాంక్షను గౌరవించాలి. భారత రాజ్యాంగం అందించిన హక్కులను ఎటువంటి మినహాయింపులు లేకుండా అమలు చేయాలి. అంతేగాని కేవలం సాయుధ సైన్యాలు, నిర్బంధాలు నిజమైన ఫలితాలను అందించలేవు. అటు ప్రభుత్వం, ఇటు నక్సలైట్ సంస్థలు ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే శాంతికి పునాది పడుతుంది.


# చర్చలతో పోయేదానికి తుపాకులా?

జబ్బుకు చికిత్స చేయడం కన్న అసలు జబ్బులే రాకుండా నిరోధించగలగడం, అందుకోసం కృషి చేయడం మంచిది. ఇది వాడి వాడి అరిగిపోయిన సామెత. అయితే ఇంతకన్న మంచి వాక్యం కనిపించలేదు. ఈ సామెత కేవలం ఆరోగ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. సమాజ రుగ్మతలకు కూడా ఇది వర్తిస్తుంది. అదే విధంగా సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల ధన, ప్రాణ నష్టం జరుగుతున్నది. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం ప్రభుత్వాలకు పరిపాటైపోయింది. దీనికి ఏ ప్రభుత్వాలు మినహాయింపు కాదు. ఇప్పటి వరకు పాలించిన, పాలిస్తున్న అన్ని రాజకీయ పార్టీలది ఒకే దారి. ఇందులో డిగ్రీలలో తేడాలుండవచ్చు. కాని ఆలోచనల్లో, ఆచరణలో పెద్ద తేడా లేదు. గత రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 20 మంది నక్సలైట్లు మరణించారు.



సైన్యం నుంచి ఒక జవాన్ చనిపోయారు. అయితే దీనిని ప్రధాన మంత్రి స్వయంగా నక్సలైట్ల మీద సాధించిన గొప్ప విజయంగా ప్రకటించారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు కూడా ఈ కాల్పుల్లో చనిపోవడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటన మావోయిస్టులకు పెద్ద దెబ్బగా, ప్రభుత్వానికి గొప్ప విజయంగా పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవల అంటే గత నెల ఏప్రిల్ 10వ తేదీన కేంద్ర హోం శాఖ ఒక సుదీర్ఘమైన ప్రకటన విడుదల చేసింది. అందులో ఇటీవల తగ్గిన నక్సలైట్ల హింస గురించి పేర్కొంటూనే వచ్చే సంవత్సరం మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం సాంప్రదాయానికి విరుద్ధంగా సొంత ప్రజలపైన సరిహద్దులను కాపలా కాసే సైన్యాన్ని దింపింది. అన్ని రకాల సైనిక చర్యలను జరపడానికి నిశ్చయించింది. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టింది.

ఇటీవల జరిగిన సైన్యం దాడితో చాలా మంది నక్సలైట్లు మరణించారు. ఈ దాడుల్లో సైన్యం వైపు నుంచి తక్కువ నష్టం జరిగింది. అంటే సైన్యం చాలా పెద్ద ఎత్తున ఇప్పటికే టార్గెట్స్‌ను గుర్తించి దాడులు చేస్తున్నట్టు అర్థమవుతోంది. అందువల్లనే ప్రభుత్వం ఒక డెడ్‌లైన్ పెట్టుకుని పని చేస్తున్నది. అయితే ఈ మొత్తం ప్రయాణంలో అంటే మావోయిస్టు పార్టీ గత 40 ఏళ్ల సాయుధ ప్రస్థానంలో ఎటువంటి విధానాలను అవలంబించింది, ఏ విధమైన ఆచరణ ఇటువంటి ఫలితాలకు దారి తీసిందనే విషయంపైన ఇప్పటికే ఎంతో చర్చ జరిగింది. ఇప్పుడు మావోయిస్టు పార్టీపైన ప్రభుత్వం పైచేయి సాధించిందనేది రూఢి అవుతున్నది. అయితే ఇక్కడే ప్రభుత్వం తగిన విధంగా ఆలోచించాల్సి ఉంది. గత పదేళ్లలో నక్సలైట్ల దాడులు తగ్గినట్టు, నక్సలైట్లు వందల సంఖ్యలో చనిపోయినట్టు, వేల సంఖ్యలో లొంగిపోయినట్టు లెక్కలు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సమయంలో ప్రభుత్వం కొంత ప్రజాస్వామ్య పద్ధతిలో ఆలోచించి, మరింత హింస పెరగకుండా నక్సలైట్లతో చర్చలు జరిపి ప్రభుత్వ బాధ్యతను నెరవేరిస్తే బాగుంటుందని ప్రజాస్వామికవాదులు ఆశించడంలో తప్పులేదు. మెక్సికోలోని చియాపాస్ రాష్ట్రంలో ఆదిమ తెగలు జరుపుతున్న సాయుధ తిరుగుబాటు విషయంలో అక్కడి ప్రభుత్వం స్పందించి, చర్చలు జరిపింది. శాంతిని నెలకొల్పింది. అక్కడి ఉద్యమకారులను ప్రజాస్వామ్య విధానంలోకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నది మెక్సికో మనందరికి తెలుసు. అగ్రరాజ్యమైన అమెరికాకు ఆనుకొని ఉంటుంది. అమెరికా అనుకున్న, మెక్సికో ప్రభుత్వం నిర్ణయించుకున్న చియాపాస్‌లో జపాటిస్టా సాయుధ మిలిటెంట్లను ఒక్క గంటలో తుడిచిపెట్టగలదు. కాని మెక్సికో ప్రభుత్వం అనుసరించిన ప్రజాస్వామ్య అనుకూల వైఖరి వల్ల అక్కడి హింస ఆగిపోయింది. అదే విధం గా అయిదు దేశాలు టర్కీ, ఈజిప్టు, సిరియా, ఇరాన్, ఇరాక్ దేశాలను కలిపిన ప్రాంతంలో చాలా ఏళ్లుగా కుర్దిస్తాన్ కోసం సాయుధ పోరును సాగిస్తున్న సంస్థ తమ సాయుధ పోరును విరమించుకున్నట్టు ఇటీవల మనం వార్తలు చదివాం. ఈ రెండు సంఘటనలు అక్కడి ప్రజల, తిరుగుబాటు సంస్థల ప్రజాస్వామ్య వైఖరిని సూచిస్తున్నాయి. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్నాం. దానికి అనుగుణంగా కొంతలో కొంతైనా తమ ఆలోచనలను మార్చుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తే మంచిది. రాబోయే పరిణామాలు ఎలా ఉన్న నక్సలైట్ ఉద్యమం లేవనెత్తిన కొన్ని విషయాల గురించి ఆలోచించాల్సి ఉంటుంది. ముఖ్యంగా 1960 దశకం చివరలో ప్రారంభమైన నక్సలైట్ ఉద్యమం కేవలం వ్యక్తుల, సంస్థల ఆలోచనల నుంచి పుట్టింది కాదు. అప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుల వివక్ష, దోపిడీ, దౌర్జన్యాలు, అదే విధంగా అడవీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, వడ్డీ వ్యాపారస్తులు, భూస్వాముల దోపిడీ కారణాలు. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో దళితులు, ఇతర వెనుకబడిన కులాలు, అదే విధంగా ఆదివాసులు తాము ఎదుర్కొంటున్న దోపిడీ, దౌర్జన్యాలను ఎదిరించడానికి సిద్ధమయ్యారు. దానికి నక్సలైట్ పార్టీలు తోడ్పాటును ఇచ్చాయి. అంతేకాని నక్సలైట్లు ప్రేరేపిస్తే ఉద్యమాలు రాలేదు. ఇది సత్యం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో నక్సలైట్ ఉద్యమం ఆనాటి పరిస్థితుల వల్ల ప్రత్యేకించి పోలీసు నిర్బంధం, ఆ ప్రాంతాల్లో వచ్చిన సామాజిక మార్పులు, నక్సలైట్ పార్టీలు అనుసరించిన విధానాల వల్ల నక్సలైట్ ఉద్యమం తగ్గుముఖం పట్టింది. అయితే ప్రస్తుతం చర్చించుకుంటున్న చత్తీస్‌గఢ్ ప్రాంతంలో మొదట అంటే 1960 80 మధ్యలో నక్సలైట్ ఉద్యమం లేదు. 1990 తర్వాతనే అక్కడ నక్సలైట్లు ప్రవేశించారు. ఇక్కడ నేను ఒక స్వీయానుభవం చెప్పాలి. 1991 92 ప్రాంతంలో నేను ఇంకో ఇద్దరు జర్నలిస్టు మిత్రులం కలిసి చత్తీస్‌గఢ్‌లోని కుంట ప్రాంతానికి ఆదివాసుల సమస్యలపైన రిపోర్టు రాయడానికి వెళ్లాను. మమ్మల్ని చూసి అక్కడి పశువులు తనుగులు తెంపుకొని పారిపోయాయి. అక్కడి మనుషులు గుడిసెల్లో నుంచి బయటకు రాలేదు. ఎందుకంటే వాళ్లకు బయటి వ్యక్తులతో పరిచయాలు లేవు.

రెండోది అప్పుడు అక్కడి ఆదివాసీ మహిళలకు శరీరం నిండా బట్టలు వేసుకునే అవకాశం లేదు. మేము కూడా వాళ్లను బయటకు రమ్మని అడగలేదు. కొంత మంది మగవాళ్లతోనే మాట్లాడాం. ఇది ఎందుకు చెప్పుతున్నానంటే ఆదివాసులలోకి నక్సలైట్లు వెళ్లి వాళ్లను సమీకరించడానికి అనుకున్న పరిస్థితులే కారణం. అప్పటి వరకు ఆ ప్రాంతానికి ప్రభుత్వమే వెళ్లలేదు. విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు లేవు. బయటి మనుషులు ఎట్లా ఉంటారో వాళ్లకు తెలియదు. అటువంటి ప్రాంతానికి నక్సలైట్లు వెళ్లి అక్కడి ప్రజలను సమీకరించి వాళ్లను చైతన్యం చేశారని గత అనుభవం చెబుతున్నది. ఒకవేళ అక్కడికి ప్రభుత్వం వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకొని పరిష్కరించగలిగి ఉంటే, ఈ రోజు సాయుధ నక్సలైట్లను నిర్మూలించే అవసరం ఉండేది కాదు. గత కొన్నేళ్ల వందల మంది అసువులు బాసే దుర్గతి పట్టి ఉండేది. అటు నక్సలైట్లు, ఇటు పోలీసులు, సామాన్య పౌరులు మరణించే దారుణాన్ని మనం చూసి ఉండేవాళ్లం కాదు. ప్రస్తుతం వందల, వేల కోట్లతో రోడ్లు, ఇతర పనులు చేయడం, ఎన్నో మౌలిక వసతులు కల్పించడానికి చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

అయితే ముఖ్యంగా భారత దేశంలోని ఆదివాసులు గత వందల ఏళ్లుగా రాజులు, ప్రభుత్వాలతో ఎన్నో దారుణాలను ఎదుర్కొంటూనే ఉన్నారు. రాజులు కావచ్చు, బ్రిటిష్ వాళ్లు కావచ్చు. ప్రస్తుతం మన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావచ్చు. ఇప్పటికీ వాళ్ల స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని గుర్తించలేదు. వాళ్ల భూముల మీద, వాళ్ల అడవీ సంపద మీద కన్నేసినప్పుడల్లా ఇటువంటి దాడులు జరుగుతూనే ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల్లో నిజానికి శాంతి కావాలంటే వాళ్లు మొదటి నుంచి నినదిస్తున్న జల్, జంగిల్, జమీన్ మీద తమకు మాత్రమే హక్కులు ఉండాలనే వారి ప్రజాస్వామ్య కాంక్షను గౌరవించాలి. భారత రాజ్యాంగం అందించిన హక్కులను ఎటువంటి మినహాయింపులు లేకుండా అమలు చేయాలి. అంతేగాని కేవలం సాయుధ సైన్యాలు, నిర్బంధాలు నిజమైన ఫలితాలను అందించలేవు. అటు ప్రభుత్వం, ఇటు నక్సలైట్ సంస్థలు ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే శాంతికి పునాది పడుతుంది.


# పాలస్తీనాను రక్షించండి!





రెండవ ప్రపంచ యుద్ధం 1939 -45 మధ్య కాలంలో జరిగింది. పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద రూపం తీసుకుని అనేక దేశాలను వలసలుగా మార్చారు. వలస దేశాల్లోని ప్రజల శ్రమశక్తిని, సంపదను పెట్టుబడిదారీ దేశాలు దోచుకున్నాయి. ఇంగ్లాండు, ఇటలీ, పోర్చుగీసు, జర్మనీ, అమెరికా దేశాల్లోని పెట్టుబడిదారీ వర్గం ప్రపంచ శ్రామిక సంపదను దోపిడీ చేయడంలో పోటీపడ్డాయి. ఇటలీ నియంత ముస్సోలిని, జర్మనీ నాజీ నియంత హిట్లర్ జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టి ఆయా దేశాల్లో అధికారాన్ని చలాయించారు. జాతీయోన్మాదం పేరుతో ఆయా దేశాల ప్రజల ఆమోదం పొందారు. నాజీ హిట్లర్ యూదులను వేటాడి చిత్రహింసలు పెట్టి చంపిన చర్యలను పుస్తకాలలో చదివినప్పుడు యూదులపట్ల అయ్యో పాపం అనిపించేది. అభివృద్ధి కాముకులైన ప్రపంచం మొత్తం హిట్లర్ యూదులను హననం చేయటంపట్ల యావత్ ప్రపంచం వ్యతిరేకించింది. జాతి దురహంకారంతో హిట్లరు ప్రపంచాన్ని శాసించాలని మానవ హననానికి పాల్పడ్డాడు. దాదాపు 85 మిలియన్ల (8.5 కోట్లు) మందికిపైగా ప్రజలు, సైనికులు రెండవ ప్రపంచ యుద్ధంలో చనిపోయారు. లక్షలాది మంది క్షతగాత్రులయ్యారు. అనేక కారణాల రీత్యా యూదులు ప్రపంచంలో అనేక దేశాలకు వలస వెళ్లారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం యూదులకు ఒక దేశం కావాలని వారి పూర్వపు భూభాగమైన పాలస్తీనాను విభజించటం వలన ఇజ్రాయెల్ దేశం ఆవిర్భవించింది. పాలస్తీనా భూభాగాన్ని యూదులకు ఇచ్చి ఇజ్రాయెల్ దేశం ఏర్పాటు చేయటాన్ని భారత జాతిపిత మహాత్మా గాంధీ ఆనాడే తీవ్రంగా వ్యతిరేకించారు. అమెరికాలో అత్యంత ధనవంతులు, అమెరికా సెనేట్లో యూదులు అత్యంత ప్రభావం కలిగినవారు. అమెరికా సామ్రాజ్యవాద పాలక వర్గంలో, ఆయుధ వ్యాపారంలో యూదులు ప్రభావశీలురు. ఇప్పుడు అదే ఇజ్రాయెల్ అమెరికా అండదండలతో యూదులు పాలస్తీనా వారిపై చేస్తున్న దాడులు, హత్యలు చూస్తుంటే వారి పట్ల అసహ్యం వేస్తున్నది. మానవ హక్కులు అని గగ్గోలు పెట్టే అమెరికా తన ప్రయోజనాల కోసం పాలస్తీనాను ప్రపంచ పటం నుండి తుడిచి వేయటానికి ఇజ్రాయెల్‌ని పావుగా వాడుకుంటున్నది. నిన్న 22- -5 %-% 2025న అమెరికాలోని వాషింగ్టన్‌లో యూదుల మ్యూజియం వద్ద పాలస్తీనా 'స్వేచ్ఛవాదులు' ఇరువురు త్వరలో పెళ్లి చేసుకోబోతున్న యువ ప్రేమ జంటను కాల్చి చంపారు. వారి పేర్లు యారోన్లిస్కిన్సి, షారాణ లిన్ మిల్క్ గ్రిమ్. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అనేక దేశాల దేశాధినేతలు ఈ ఘటనను ఖండించారు. హంతకులను అమెరికా పోలీసులు వెంటనే నిర్బంధించారు. నిన్న పాలస్తీనా ఆరోగ్యశాఖ మంత్రి మాజెద్ అబు రమదాన్ మాట్లాడుతూ గాజాలో 29 మంది పసిపిల్లలు, పెద్దలు ఈ రెండు రోజుల్లో ఆహారం లేక చనిపోయారని విచారణ వ్యక్తం చేశారు. గాజా పట్టణం ఇజ్రాయెల్ దిగ్బంధంలో ఉన్నది. గత సంవత్సర కాలం పైగా పాలస్తీనా ప్రజలు, గాజా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఐక్యరాజ్యసమితి ఉన్నతాధికారి బిబిసితో మాట్లాడుతూ 14,000 మందికిపైగా పసిపిల్లలు ఇజ్రాయెల్ దాడిలో చనిపోయారని వాస్తవానికి ఈ లెక్క తక్కువేనని తెలియజేశారు. బయట ప్రాంతాలనుంచి ఆహారం, మందులు రాకుండా గాజాను దిగ్బంధించారు. గాజా పట్టణంలో సగానికి సగం ప్రజానీకం ఆకలితో అల్లాడుతున్నారు. గత మార్చి నుండి ఇజ్రాయెల్ గాజా పట్టణాన్ని పూర్తిగా దిగ్బంధించింది.

గాజా పట్టణంలో ఉన్నటువంటి 36 హాస్పిటల్స్‌లో కేవలం ఏడు లేక ఎనిమిది హాస్పిటల్స్ మాత్రమే పనిచేస్తున్నాయి. అందులో కూడా నామమాత్రపు మందులు కూడా లేవు. బయట నుండి ఈ మూడు నెలల్లో గాజా పట్టణానికి 90 నుంచి 100 ట్రక్కుల లోడ్ బేకరీలకు అవసరమైన పిండి మాత్రమే వచ్చింది. మందులు కూడా బయట ప్రాంతాల నుంచి రానివ్వడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రపంచ జనాభాలో 300 కోట్లకు పైగా భారత్, చైనా, రష్యాల్లో ఉన్నారు. వామపక్ష భావజాలం కలిగిన దేశాలు, మూడో ప్రపంచ దేశాల్లోని ప్రజలు, శ్రామిక వర్గం పాలస్తీనా ప్రజలకు అండదండలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాలస్తీనాను రక్షించాలి! అమెరికా సామ్రాజ్యవాదాన్ని, ఇజ్రాయెల్ దురాక్రమణను యావత్ ప్రపంచం వ్యతిరేకించాలి

# పంజాబ్‌కు షాక్.. ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం









%ఎశీఎవ రాజూశీతీం ఐవశ్రీప్త్రఱ ఝఱజూఞ్ఝశ్రీం ఔఱఅ౼ాస్త్రుఱఅర్ౡాఎఎం
%పంజాబ్‌కు షాక్.. ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ బెర్తులు దక్కించుకున్న జట్లకు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కు సన్‌రైజర్స్ హైదరాబాద్ షాక్ ఇవ్వగా, తాజాగా పంజాబ్ కింగ్స్ టాప్ ప్లేస్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ నీళ్లు గుమ్మరించింది.

ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ బెర్తులు దక్కించుకున్న జట్లకు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కు సన్‌రైజర్స్ హైదరాబాద్ షాక్ ఇవ్వగా, తాజాగా పంజాబ్ కింగ్స్ టాప్ ప్లేస్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ నీళ్లు గుమ్మరించింది. ఢిల్లీపై గెలిచి అగ్రస్థానంలోకి దూసుకెళుదామనుకున్న పంజాబ్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో పంజాబ్‌పై అద్భుత విజయం సాధించింది.

పంజాబ్ నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యఛేదనలో ఢిల్లీ 19.3 ఓవర్లలో 208/4 స్కోరు చేసింది. సమీర్ రిజ్వి(25 బంతుల్లో 58 నాటౌట్, 3ఫోర్లు, 5సిక్సులు), కరణ్‌నాయర్(44), కేఎల్ రాహుల్(35) రాణించారు. బ్రార్(2/41)కు రెండు వికెట్లు దక్కాయి. తొలుత కెప్టెన్ శ్రేయాస్ అయ్య ర్(34 బంతుల్లో 53, 3ఫోర్లు, 2సిక్సులు), స్టొయినిస్(16 బంతుల్లో 44 నాటౌట్, 3ఫో ర్లు, 4సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 206/8 స్కోరు చేసింది. రెహమన్(3/33) మూడు వికెట్లతో రాణించాడు. రిజ్వికి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

లీగ్‌లో మంచి ఫామ్‌మీదున్న ప్రియాంశ్ ఆర్య(6) స్వల్ప స్కోరుకే వెనుదిరుగడంతో పంజాబ్‌కు సరైన శుభారంభం దక్కలేదు. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన ఇంగ్లిస్(32), ప్రభ్‌సిమ్రన్‌సింగ్(28) పంజాబ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వచ్చి రావడంతోనే ఇంగ్లిస్..ఢిల్లీ బౌలర్లను లక్ష్యంగా చేసుకుంటూ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన విప్రాజ్ నిగమ్ స్పిన్ తంత్రంలో ఇంగ్లిస్ ఇరుక్కుపోయాడు. తొలి రెండు బంతులను బౌండరీలుగా మలిచిన ఇంగ్లిస్..నిగమ్ వేసిన గూగ్లీని సరిగ్గా అర్థం చేసుకోకుండా ముందుకు ఆడే ప్రయత్నంలో స్టంపౌట్ అయ్యాడు.ఆ తర్వాత 20 పరుగుల తేడాతో ప్రభ్‌సిమ్రన్ కూడా నిగమ్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. ఈ దశలో అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మధ్యలో రెహమన్ ధాటికి శశాంక్(11), వదేరా(16) ఇలావచ్చి అలా వెళ్లారు. ఆఖర్లో స్టోయినిస్ మెరుపులతో అదరగొట్టాడు. మోహిత్‌శర్మను లక్ష్యంగా చేసుకుంటూ ఒకే ఓవర్లో 22 పరుగులు కొల్లగొట్టాడు. ఈ క్రమంలో 16 బంతుల్లోనే 3ఫోర్లు, 4 భారీ సిక్సలతో 44 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు.

ఓపెనర్లు రాహుల్(35), కెప్టెన్ డుప్లెసిస్(23) తొలి వికెట్‌కు 55 పరుగులు జతచేశారు. వీరిద్దరు పంజాబ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఇన్నింగ్స్‌ను నిర్మించారు. అయితేయాన్సెన్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన రాహుల్..శశాంక్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత 10 పరుగుల తేడాతో డుప్లెసిస్‌ను బ్రార్ రెండో వికెట్‌గా పెవిలియన్ పంపాడు. కరణ్‌నాయర్, అటల్(22) ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ సింగిల్స్‌తో స్ట్రైక్ రొటేట్ చేశారు.

బ్రార్ బౌలింగ్‌లో నాయర్ క్లీన్‌బౌల్డ్ కాగా, దూబే బౌలింగ్‌లో అటల్ వెనుదిరిగాడు. గెలుపుపై ఆశలు సన్నగిల్లుతున్న వేళ సమీర్ రిజ్వి, స్టబ్స్ సమీకరణాలను మార్చేశారు. స్టబ్స్ సహకారంతో రెచ్చిపోయిన రిజ్వి అజేయ అర్ధసెంచరీతో ఢిల్లీకి అద్భుత విజయాన్ని కట్టబెట్టాడు. పంజాబ్‌కు షాక్ ఇచ్చిన ఢిల్లీ ఈ సీజన్‌ను కిక్కించే గెలుపుతో ముగించింది.










# చైనా, టర్కీ తర్వాత, పాకిస్తాన్‌కు ఆయుధాలు అందిస్తున్న మూడో దేశం ఏదో తెలుసా?



చైనా, టర్కీ తర్వాత, పాకిస్తాన్‌కు ఆయుధాలు అందిస్తున్న మూడో దేశం ఏదో తెలుసా? పాకిస్తాన్ సైనిక శక్తిని పెంచే దేశాలు మూడు ఉన్నాయి. దానికి ఆయుధాలు సరఫరా చేసే వారిలో చైనా, టర్కీ కాకుండా, అందరినీ ఆశ్చర్యపరిచే పేరున్న మరొక దేశం ఉంది. ఆ దేశం మరేదో కాదు.. నెదర్లాండ్స్. ఇది చైనా తర్వాత పాకిస్తాన్‌కు రెండవ అతిపెద్ద ఆయుధాల సరఫరాదారు. అయితే, దీని కారణంగా నెదర్లాండ్స్ కూడార్కీ లాంటి పరిస్థితిని ఎదుర్కోవలసి రావచ్చుంటున్నారు ఆర్థిక నిపుణులు. %పాకిస్తాన్ సైనిక శక్తిని పెంచే దేశాలు మూడు ఉన్నాయి. దానికి ఆయుధాలు సరఫరా చేసే వారిలో చైనా, టర్కీ కాకుండా, అందరినీ ఆశ్చర్యపరిచే పేరున్న మరొక దేశం ఉంది. ఆ దేశం మరేదో కాదు.. నెదర్లాండ్స్. ఇది చైనా తర్వాత పాకిస్తాన్‌కు రెండవ అతిపెద్ద ఆయుధాల సరఫరాదారు. అయితే, దీని కారణంగా నెదర్లాండ్స్ కూడా టర్కీ లాంటి పరిస్థితిని ఎదుర్కోవలసి రావచ్చుంటున్నారు ఆర్థిక నిపుణులు. ఎందుకంటే భారతదేశం దాని పెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది.విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నెదర్లాండ్స్ తోపాటు డెన్మార్క్, జర్మనీతో సహా మూడు యూరోపియన్ దేశాలలో పర్యటిస్తున్నారు. తన 6 రోజుల పర్యటనలో, ఆయన మొదటిసారి మే 19న నెదర్లాండ్స్ చేరుకున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత, ఎస్. జైశంకర్‌కు ఇది మొదటి విదేశీ పర్యటన. పాకిస్తాన్ దేశానికి రెండవ అతిపెద్ద ఆయుధ సరఫరాదారు నెదర్లాండ్స్‌లో పర్యటిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.ఉగ్రవాదంపై కఠినమైన వైఖరికి నెదర్లాండ్స్ ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి, రక్షణ మంత్రిని కలిసిన తర్వాత, జైశంకర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో ఒక పోస్ట్ చేశారు. “హేగ్‌లో ప్రధానమంత్రి డిక్ స్కాఫ్‌ను కలవడం చాలా ఆనందంగా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశాను. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నెదర్లాండ్స్ దృఢ వైఖరికి ధన్యవాదాలు తెలియజేసాను” అని పేర్కొన్నారు.“భారతదేశం-నెదర్లాండ్స్ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలనే ఆయన నిబద్ధతను అభినందిస్తున్నాను. ఈ లక్ష్యాలను సాధించడానికి రెండు దేశాలు కష్టపడి పనిచేస్తాయని నమ్మకం ఉంది.” అని కేంద్ర మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడిని నెదర్లాండ్స్ ఖండించిన మాట నిజమే, కానీ ఆ తర్వాత భారతదేశం-పాకిస్తాన్‌లను కాల్పుల విరమణ కోసం విజ్ఞప్తి చేసింది. అటువంటి పరిస్థితిలో, నెదర్లాండ్స్-పాకిస్తాన్ మధ్య సంబంధాన్ని తెంచుకోవడానికి భారతదేశానికి ఏ ఎంపికలు ఉన్నాయి అనేది ప్రశ్న. భారతదేశం తన ఆర్థిక శక్తిని ఉపయోగించి, పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయవద్దని నెదర్లాండ్స్‌పై ఒత్తిడి తీసుకురావచ్చని తెలుస్తోంది.

భారతదేశం ఒక్క నెదర్లాండ్స్ తోనే 22 బిలియన్ డాలర్ల వాణిజ్య భాగస్వామ్యాన్ని కలిగి ఉండగా, పాకిస్తాన్ మొత్తం యూరప్ తో కేవలం 15 బిలియన్ డాలర్ల వ్యాపారం మాత్రమే చేస్తుంది. దీని వల్ల భారతదేశం ప్రయోజనం పొందవచ్చు. దీంతో పాటు, నెదర్లాండ్స్-భారతదేశ రక్షణ మార్కెట్‌లోకి ప్రవేశించాలని కోరుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకు అవకాశాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. కాబట్టి ఆర్థిక శక్తి ద్వారా నెదర్లాండ్స్-పాకిస్తాన్ మధ్య సంబంధాన్ని బలహీనపరిచే అవకాశాలు ఉన్నాయి.

పాకిస్తాన్‌కు ఇంత పెద్ద వాణిజ్య భాగస్వామితో గొడవ పెట్టుకోవాలా వద్దా అని కూడా నెదర్లాండ్స్ పరిశీలిస్తుంది. పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం కొనసాగిస్తే, టర్కీ లాంటి పరిస్థితి అతనికి కూడా తలెత్తే ప్రమాదం ఉంది. చైనా లేదా టర్కీ లాగా, నెదర్లాండ్స్‌కు పాకిస్తాన్ పట్ల ఎటువంటి రాజకీయ ప్రాధాన్యత లేదు. పాకిస్తాన్ కారణంగా పరిస్థితులు చెడిపోయేంత చెడు సంబంధాలు కూడా భారతదేశంతో లేవు.ఇదిలావుంటే, పాకిస్తాన్ మూడు దేశాల నుండి ఆయుధాలను పొందుతుంది. వాటిలో చైనా అతిపెద్ద సరఫరాదారు, నెదర్లాండ్స్ రెండవ స్థానంలో టర్కీ మూడవ స్థానంలో ఉన్నాయి. పాకిస్తాన్ ఆయుధ నిల్వల్లో 81 శాతం చైనా నుంచి, 5.5 శాతం ఆయుధాలు నెదర్లాండ్స్ నుంచి, 3.8 శాతం ఆయుధాలు టర్కీ నుంచి వస్తున్నాయి. ఇది 2020 నుండి 2024 వరకు ఐదు సంవత్సరాల డేటా. మనం 2024 గురించి మాత్రమే మాట్లాడుకుంటే, ఆ సమయంలో టర్కీ నెదర్లాండ్స్ కంటే పాకిస్తాన్‌కు ఎక్కువ ఆయుధాలను సరఫరా చేసింది.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌ల మాదిరిగానే, నెదర్లాండ్స్ కూడా పాకిస్తాన్‌కు చాలా సంవత్సరాలుగా ఆయుధాలను సరఫరా చేస్తోంది. వీటిలో ఎక్కువ భాగం సముద్రం కోసమే. 1990లలో, ఈ దేశాలు పాకిస్తాన్ నావికాదళానికి నలుగురు నావల్ మైన్ హంటర్లను ఇచ్చాయి. సముద్రంలో నావికాదళ మందుపాతరలను గుర్తించి వాటిని నాశనం చేయడానికి నావల్ మైన్ హంటర్లు పని చేస్తారు. 2021లో, పాకిస్తాన్ మరో రెండు సెకండ్ హ్యాండ్ నావల్ మైన్ హంటర్లను కొనుగోలు చేసింది. నెదర్లాండ్స్ ఇప్పుడు మరిన్ని యుద్ధనౌకలను నిర్మిస్తోంది. 2017లో, పాకిస్తాన్ దానితో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద డచ్ కంపెనీ ద్వారా రెండు పెట్రోల్ నౌకలను నిర్మించడానికి ఒప్పందం కుదిరింది.ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్తాన్‌ను ప్రపంచం మొత్తం ముందు బయటపెట్టడానికి భారతదేశం ఇప్పుడు ఒక వ్యూహాన్ని సిద్ధం చేసింది. దీని కింద, ఒక అఖిలపక్ష ప్రతినిధుల బృందం వివిధ దేశాలను సందర్శించి, పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని, దాని నేల నుండి ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కుట్రలను పన్నుతోందని బహిర్గతం చేస్తుంది. 59 మంది మంత్రులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కూడిన ఏడు బృందాలు దాదాపు 32 దేశాలను సందర్శించి, భారతదేశం వైపు నుండి పాక్ దుష్ట నీతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయి. అలాగే, భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలా పోరాడుతుందో వివరిస్తాయి.

# ఐక్యరాజ్య సమితి సాక్షిగా.. ప్రపంచం ముందు పాకిస్తాన్ ఉగ్రవాద బండారాన్ని బయటపెట్టిన భారత్.. !



ఉగ్రవాదులకు, పౌరులకు మధ్య తేడా చూపని పాకిస్తాన్‌కు ప్రాణరక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని భారత్ తేల్చి చెప్పింది. సాయుధ సంఘర్షణలో పౌరుల రక్షణ అంశంపై ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా భారత్ తన గొంతు బలంగా వినిపించింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులను పాక్ రాయబారి ప్రస్తావించటంతో భారత్ ధీటుగా బదులిచ్చింది.%ఉగ్రవాదులకు, పౌరులకు మధ్య తేడా చూపని పాకిస్తాన్‌కు ప్రాణరక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని భారత్ తేల్చి చెప్పింది. సాయుధ సంఘర్షణలో పౌరుల రక్షణ అంశంపై ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా భారత్ తన గొంతు బలంగా వినిపించింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులను పాక్ రాయబారి ప్రస్తావించటంతో భారత్ ధీటుగా బదులిచ్చింది.

భారత్ దశాబ్దాలుగా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులతో పోరాడుతోందని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ అన్నారు. ముంబై దాడుల నుంచి మొదలుకుని ఇటీవల పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై ఉగ్రదాడుల దాకా పాకిస్తాన్ కిరాతకాలను యూఎన్‌వోలో ప్రస్తావించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం కలిసి పోరాడాలని, ఉగ్రవాదులకు రక్షణ కల్పించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్ కోరారు.పౌరులు, మానవతావాదులు, జర్నలిస్టులు, మీడియా నిపుణులకు ఎదురవుతున్న ముప్పులను పరిష్కరించాల్సిన తక్షణ అవసరాన్ని హరీష్ గుర్తు చేశారు. అదే సమయంలో మెరుగైన జవాబుదారీతనం యంత్రాంగాలకు పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రతినిధి అనేక అంశాలపై చేసిన నిరాధారమైన ఆరోపణలను హరీశ్ సమర్థవంతంగా తిప్పికొట్టారు.భారతదేశం దశాబ్దాలుగా తన సరిహద్దుల్లో పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాద దాడులను ఎదుర్కొంటోందని హరీష్ అన్నారు. ఇది ముంబై నగరంపై జరిగిన 26/11 భయంకరమైన దాడి నుండి 2025 ఏప్రిల్‌లో పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను దారుణంగా హత్య చేసిన వరకు ఐక్యరాజ్యసమితి ముందు ఉంచారు. ‘పాకిస్తాన్ ఉగ్రవాద బాధితులు ప్రధానంగా పౌరులు, ఎందుకంటే దాని లక్ష్యం మన శ్రేయస్సు, పురోగతి, నైతికతను దాడి చేయడం. అలాంటి దేశం తన పౌరుల భద్రతపై చర్చలో పాల్గొనడం కూడా అంతర్జాతీయ సమాజానికి అవమానం’ అని హరీశ్ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇది సైనిక ఘర్షణగా మారింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. వారిలో ఎక్కువ మంది పర్యాటకులు. దీంతో ప్రతీకార చర్యగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (%ూశీఖ%) లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని, మే 7 తెల్లవారుజామున భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. ఇందులో 9 చోట్ల ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు ధ్వంసమయ్యాయి. దీని తరువాత, పాకిస్తాన్ భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం ప్రారంభించింది. ఇది సైనిక సంఘర్షణను మరింత పెంచింది. పాకిస్తాన్ దాడిని భగ్నం చేస్తూ, భారతదేశం ప్రతీకారం తీర్చుకుని దాని 11 వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. మే 10న, ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు కాల్పుల విరమణకు అంగీకరించాయి.